జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | ఆదివారం 23 ఆగస్టు 2026 | సంపుటి : 16 | సంచిక : 202 | పేజీలు : 8 వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967

# విద్యార్థుల భద్రతకు పెద్దపీట..





**ఆటోలు, మినీ క్యాబ్‌లపై రవాణా శాఖ కొరడా**

**పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న వాహనాలపై చర్యలు**

**తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి**



**కామారెడ్డి టౌన్, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)**

పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి జిల్లా రవాణా శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. విద్యార్థులను తరలించే ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లు, ఇతర వాహనాల్లో నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి పిల్లలను ఎక్కించుకుని ప్రయాణిస్తున్న వాహనాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా రవాణా అధికారి శ్రీ సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు కామారెడ్డి ప్రాంతంలో విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడంతో పాటు వాహనదారులకు అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. విద్యార్థుల భద్రతను ప్రధాన అంశంగా తీసుకున్న అధికారులు పాఠశాలల పరిసర ప్రాంతాలు, విద్యార్థుల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేశారు. ఆటోలు, మినీ క్యాబ్‌లలో అనుమతించిన సంఖ్యకు మించి విద్యార్థులను తరలిస్తున్నారా? వాహనాలకు అవసరమైన అనుమతులు, ఫిట్‌నెస్ తదితర నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న పలు వాహనాలను గుర్తించారు.

**నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై చర్యలు**

తనిఖీల్లో గుర్తించిన వాహనాలపై రవాణా శాఖ అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రఫీ, ఉదయ్ తనిఖీల్లో పాల్గొని వాహనాల పత్రాలను పరిశీలించారు. విద్యార్థులను అధిక సంఖ్యలో వాహనాల్లో ఎక్కించుకుని ప్రయాణించడం వల్ల ప్రమాద సమయంలో తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని అధికారులు వాహనదారులకు వివరించారు. విద్యార్థుల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా నిబంధనలను కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. - మిగతా 2లో

# రాత్రి అయితే చాలు అంటూ రెచ్చిపోతున్న ఇసుక మాఫియా




దోంగ్లి మండలంలోని సిర్పూర్,గ్రామ శివారు నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది.....

# వేరువేరు ప్రాంతాల్లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ఎల్లారెడ్డి, ఆగస్టు -22(ప్రజా జ్యోతి )**



ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రహ్మన్‌పల్లి గ్రామ ప్రకృతి వనంలో జూదం ఆడుతున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు దాడి నిర్వహించారు.ఈ దాడిలో జూదం ఆడుతున్న 5 మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 2,640 నగదు, 3 మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా గండిమాసానిపెట్ గ్రామ శివారులో జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను యెల్లారెడ్డి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 1,530 నగదు మరియు ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి యెల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఆల్ప్రాజోలం అక్రమ రవాణాదారులపై నిజామాబాద్ పోలీసుల ఉక్కుపాదం

**డ్రగ్ అక్రమ రవాణా ద్వారా సంపాదించిన రూ.5.15 కోట్ల విలువైన ఆస్తులు జప్తు**

**అంతర్రాష్ట్ర డ్రగ్ తయారీ, సరఫరా నెట్‌వర్క్‌పై పకడ్బందీ దర్యాప్తు : పోలీస్ కమీషనర్ వెల్లడి**



**నిజామాబాద్,(ప్రజా జ్యోతి) ఆగస్టు 22**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల అక్రమ తయారీ, రవాణా, సరఫరా మరియు విక్రయాలకు పాల్పడుతున్న వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతోంది. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్, ఆదేశాల మేరకు, బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్ గారి పర్యవేక్షణలో బోధన్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. విజయ్ బాబు ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో అంతర్రాష్ట్ర ఆల్ప్రాజోలం తయారీ, సరఫరా నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు.

**గత సంత్సరం క్రితం అంతర్రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్ల అరెస్ట్**

బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆల్ప్రాజోలం తయారీ, సరఫరాకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్లపై జతీ.చీశీ.148/2025గా చీణూూ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వారిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. వారి వద్ద నుంచి సుమారు 2.5 కిలోల ఆల్ప్రాజోలం, దాని విలువ సుమారు రూ.25 లక్షలు, ూఎశీఝ కారు (వీ-14-ఎ-7889), 8 మొబైల్ ఫోన్లు, రూ.2.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలో అక్రమ ఆల్ప్రాజోలం తయారీ కేంద్రం గుర్తింపు కేసు దర్యాప్తులో భాగంగా నిందితులను పోలీస్ కస్టడీలోకి తీసుకుని విచారించగా ఆల్ప్రాజోలం తయారీ, సరఫరాకు సంబంధించిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., ఆదేశాల మేరకు బోధన్ రూరల్ సీఐ డి. విజయ్ బాబు ఆధ్వర్యంలో సుమారు 15 మంది పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందం మహారాష్ట్రకు వెళ్లి వారం రోజుల పాటు విస్తృతంగా దర్యాప్తు చేపట్టింది. ఈ దర్యాప్తులో మహారాష్ట్రలోని సతారా పారిశ్రామిక ప్రాంతంలో, "సూర్య ప్రభ ఫార్మా కెమ్" పేరుతో ఎరువుల తయారీ కోసం అనుమతులు పొంది, అక్రమంగా ఆల్ప్రాజోలం తయారు చేస్తున్న ఫ్యాక్టరీని గుర్తించారు. అక్కడ నిర్వహించిన సోదాల్లో సుమారు 30 కిలోల ఆల్ప్రాజోలం, దాని విలువ సుమారు రూ.3 కోట్లు,అక్రమంగా - మిగతా 2లో

# ఉమ్మడి జిల్లాల సమీకృత సమావేశం




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం రెవెన్యూ అంశాలపై, గృహ నిర్మాణ కార్యక్రమాల ప్రగతిపై నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్, స్పెషల్ సెక్రటరీ రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ సంస్థ ఎం.డీ గౌతమ్, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు భవేష్ మిశ్రా, ఆశిష్ సాంగ్వాన్, ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

# ఆల్ప్రాజోలం అక్రమ రవాణాదారులపై నిజామాబాద్ పోలీసుల ఉక్కుపాదం

-మొదటిపేజీ తరువాయి

సంపాదించిన రూ.12 లక్షల నగదు, ఒక ఫోర్డ్ కారును స్వాధీనం చేసుకుని, అక్రమంగా నిర్వహిస్తున్న ఫ్యాక్టరీని సీజ్ చేశారు.

డ్రగ్ డబ్బుతో కూడబెట్టిన రూ.5.15 కోట్ల ఆస్తులపై జప్తు చర్యలు డ్రగ్ అక్రమ రవాణాలో నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు, వారు మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించి జప్తు చేయడంపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు.లి

ఈ క్రమంలో మహారాష్ట్రలోని పూణే, సతారా,అహ్మద్‌నగర్ జిల్లాల్లో సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాలను సంప్రదించి నిందితులు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన స్థిర, చర ఆస్తుల వివరాలను సేకరించారు.

నిందితులు ఞా1 ఆమర్‌సింగ్, ఞా2 బసవరాజ్, ఞా5 లక్ష్మణ్ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులు ఆల్ప్రాజోలం అక్రమ విక్రయాల ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించారు.

ప్రభుత్వ విలువల ప్రకారం సుమారు రూ.5.15 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించగా, బహిరంగ మార్కెట్‌లో వాటి విలువ మరింత ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

సంబంధిత జశీఎజూవ్‌వత్ ఞాబ్ప్రశీతీఙ౦, దీశీఎఖు౦ మరియు జశీఎజూవ్‌వత్ ఞాబ్ప్రశీతీఙ౦, జప్తవఅఖుఅ వారి ద్వారా చీణూూ ఞాష్, ూవష్ఱశీఅ 68ఖీ(2) కింద ఆస్తుల జప్తుకు ఆదేశాలు జారీ అయ్యాయి.

జప్తు చేసిన ఆస్తుల వివరాలు

9.06 ఎకరాల వ్యవసాయ భూమి

1,370 చదరపు గజాల ఖాళీ స్థలాలు

ఒక కెమికల్ ఫ్యాక్టరీ

4 నాలుగు చక్రాల వాహనాలు

2 ద్విచక్ర వాహనాలు

బ్యాంకు ఖాతాల్లో ఉన్న సుమారు రూ.27 లక్షల నగదు

నిందితుల అక్రమ ఆస్తులను పూర్తిగా గుర్తించి, సంబంధిత అధికారుల ద్వారా జప్తు చేయడానికి సుమారు ఒక సంవత్సరం పాటు నిరంతర దర్యాప్తు, న్యాయపరమైన ప్రక్రియ కొనసాగింది.

లిసాంకేతిక పరిజ్ఞానంతో కీలక ఆధారాల సేకరణలిఈ కేసు దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసులు సమర్థవంతంగా వినియోగించారు. నేరానికి సంబంధం ఉన్న సుమారు 20 మంది వ్యక్తుల మొబైల్ ఫోన్ సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి, దర్యాప్తుకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించారు.

ఆల్ప్రాజోలం తయారీ కేంద్రాన్ని గుర్తించడం నుంచి డ్రగ్ నెట్‌వర్క్‌ను ఛేదించడం, అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించడం, వాటిపై జప్తు చర్యలు తీసుకునే వరకు సుమారు 15 మంది పోలీసు సిబ్బంది చేసిన నిరంతర కృషి ఫలితంగానే ఈ చర్యలు సాధ్యమయ్యాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.డ్రగ్ నెట్‌వర్క్‌పై ఆర్థిక దర్యాప్తు కూడా కొనసాగుతుంది డ్రగ్ అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తులను అరెస్ట్ చేయడం మాత్రమే కాకుండా, మాదకద్రవ్యాల ద్వారా అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించి జప్తు చేయడం ద్వారా డ్రగ్ మాఫియాకు ఆర్థికంగా కూడా గట్టి దెబ్బ కొట్టే విధంగా చర్యలు కొనసాగిస్తామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల తయారీ,కొనుగోలు, రవాణా,నిల్వ,పంపిణీ, విక్రయాలు, ఆర్థిక లావాదేవీలు, వినియోగం వరకు మొత్తం డ్రగ్ వ్యవస్థపై నిరంతర నిఘా కొనసాగుతుందని, అంతర్రాష్ట్ర పోలీసుల సమన్వయంతో దర్యాప్తును మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.

ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన బోధన్ రూరల్ సీఐ డి.విజయ్ బాబు మరియు పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ. పి. యస్., ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.లి

**యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: సీపీ**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., , ప్రజలకు ముఖ్యంగా యువత, విద్యార్థులకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు , విద్యాసంస్థల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ అక్రమ రవాణా, అక్రమ నిల్వ, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112కు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్ నెట్‌వర్క్‌లను పూర్తిగా నిర్మూలించడంలో , ఆల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో , ముఖ్యంగా యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని పోలీస్ కమిషనర్ తెలిపారు. మత్తుపదార్థాలు లేని తెలంగాణ నిర్మాణానికి చేయి చేయి కలుపుదాం.

# విద్యార్థుల భద్రతకు పెద్దపీట..

-మొదటిపేజీ తరువాయి

పాఠశాల విద్యార్థులను తరలించే వాహనాల డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. వాహన సామర్థ్యానికి మించి పిల్లలను ఎక్కించుకోవడం వల్ల వాహన నియంత్రణపై ప్రభావం పడటమే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల ప్రతి వాహనదారుడు రవాణా శాఖ నిబంధనలను పాటిస్తూ విద్యార్థులను సురక్షితంగా పాఠశాలలకు చేర్చే బాధ్యతను తీసుకోవాలని సూచించారు.

**తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి**

విద్యార్థులను పాఠశాలకు పంపించే తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని రవాణా శాఖ అధికారులు సూచించారు. తమ పిల్లలు ఏ వాహనంలో పాఠశాలకు వెళు_న్నారు? ఆ వాహనానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా? వాహనం విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించుకుంటుందా? అనే విషయాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని కోరారు.

పిల్లల భద్రత విషయంలో కేవలం వాహనదారులపైనే ఆధారపడకుండా తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల రవాణాకు ఉపయోగించే వాహనాల వివరాలను పరిశీలించాలని, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రహదారి భద్రతపై అవగాహన**

ప్రత్యేక తనిఖీలతో పాటు వాహనదారులకు రహదారి భద్రతా నియమాలపై అధికారులు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, వాహనాన్ని జాగ్రత్తగా నడపడం, విద్యార్థులను సురక్షితంగా ఎక్కించుకోవడం, దింపే సమయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించడం వంటి అంశాలను వివరించారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు పునాదులని, వారి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. పాఠశాలకు వెళ్లే సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రమాదానికి దారితీసే అవకాశం ఉన్నందున డ్రైవర్లు ఎలాంటి తొందరపాటు, నిర్లక్ష్యానికి తావివ్వకూడదని సూచించారు.

**సామూహిక బాధ్యతగా విద్యార్థుల భద్రత**

విద్యార్థుల భద్రత ఒక్క రవాణా శాఖ బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు, వాహనదారులు, ఉపాధ్యాయులు, ప్రజలు సమిష్టిగా బాధ్యత తీసుకోవాలని అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించినప్పుడే విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించగలమని పేర్కొన్నారు. వాహనదారులు రవాణా శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని, తనిఖీల సమయంలో అధికారులు అడిగే పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థులను పరిమితికి మించి తరలించే వాహనాలపై ఇకపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**జిల్లా వ్యాప్తంగా తనిఖీలు కొనసాగింపు**

విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా ఆటోలు, మినీ క్యాబ్‌లు, ఇతర విద్యార్థుల రవాణా వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని రవాణా శాఖ అధికారులు తెలిపారు. పాఠశాలలు ప్రారంభమయ్యే, ముగిసే సమయాల్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులను సురక్షితంగా పాఠశాలకు తీసుకెళ్లడం, తిరిగి ఇంటికి చేర్చడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడిపి ప్రమాదాలను నివారించేందుకు అందరూ సహకరించాలని కోరారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాహనాలపై చట్టప్రకారం చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# గిరిజనుల పోడు భూముల్లో బలవంతపు ప్లాంటేషన్ ఆపాలి






**జిల్లా ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి**

**పోడు రైతుల జోలికొస్తే తీవ్ర పరిణామాలు తప్పవు**

**సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

**భూములు ఇవ్వకుంటే ఎర్రజెండాలు పాతి స్వాధీనం చేసుకుంటాం**

**వ్యకాస జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు**

**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** గిరిజనులు తరతరాలుగా సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న పోడు భూముల్లో అటవీశాఖ అధికారులు బలవంతంగా ప్లాంటేషన్ చేపట్టడాన్ని వెంటనే నిలిపివేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి గిరిజన రైతుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా హాజరైన సీపీఎం జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గిరిజనులు వారసత్వంగా సాగు చేసుకుంటూ జీవిస్తున్న పోడు భూముల్లో అటవీశాఖ అధికారులు బలవంతంగా ప్లాంటేషన్ చేపట్టడం సరికాదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన గిరిజన రైతుల భూములను వారి అనుమతి లేకుండా స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్న గిరిజన కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని చంద్రశేఖర్ హెచ్చరించారు. రైతుల భూములను రక్షించేందుకు సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాగు భూములకు హక్కులు కల్పించి, వారి జీవనోపాధిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు మాట్లాడుతూ.. గిరిజనుల సాగులో ఉన్న భూములను ఖాళీ చేయించి ప్లాంటేషన్లు ఏర్పాటు చేయడం తగదన్నారు. గిరిజనులకు వారి భూములపై హక్కులు కల్పించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే ఎర్రజెండాలు పాతి భూములను స్వాధీనం చేసుకునే స్థాయిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. గిరిజన రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి అనంతరం నాయకులు అటవీశాఖ అధికారులను కలిసి గిరిజనుల పోడు భూముల్లో బలవంతపు ప్లాంటేషన్‌ను నిలిపివేయాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు బలవంతంగా ప్లాంటేషన్ చేపట్టకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. గిరిజన రైతుల సమస్యలను పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌తో పాటు నాయకులు సుభాష్, రమేష్, గణేష్, సీట్యా, కమల, సరోజ, శారద తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గిరిజన రైతులు, వ్యవసాయ కార్మికులు, సంఘాల నాయకులు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్యానల్ ఇన్‌స్పెక్షన్ బృందం తనిఖీ



**బాల్కొండ,(ప్రజా జ్యోతి)ఆగస్టు 22** బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు,విద్యార్థుల అభ్యసన స్థాయిలను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్యానల్ ఇన్‌స్పెక్షన్ బృందం బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించి సమగ్రంగా తనిఖీ నిర్వహించింది. నోడల్ అధికారి కే. శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన ఈ తనిఖీలో ఉపాధ్యాయుల బోధనా విధానం,సిలబస్ పూర్తి చేసిన తీరు,విద్యార్థుల అభ్యసన స్థాయిలు తదితర అంశాలను బృందం పరిశీలించింది. అలాగే పాఠశాలలోని మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యత,పాఠశాల పారిశుధ్యం,కిచెన్ గార్డెన్,ఖాన్ అకాడమీ ద్వారా డిజిటల్ బోధన, టీ.ఎల్.ఎం.ల వినియోగం,క్రీడల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించడంతో పాటు సంబంధిత పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు.విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన స్థాయిలను అంచనా వేసిన ప్యానల్ బృందం,విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలు చేసింది. విద్యార్థులలో అభ్యసన ఫలితాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించింది.ఈ తనిఖీ బృందంలో గంట అశోక్,తెడ్డు చిన్నయ్య, పి.గంగా మోహన్, గంగాధర్, ఆర్.గంగాధర్,కె. రమేష్,డి.విశ్వనాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్, సీనియర్ ఉపాధ్యాయులు ఎం. ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# తారక మంత్రం ఉచ్చారణలో పాల్గొన్న విద్యార్థులు



**బాల్కొండ,(ప్రజా జ్యోతి)ఆగస్టు 22** సంస్కృతి, సాంప్రదాయం,భక్తి వంటి వివిధ కార్యక్రమాలు చేపట్టడంలో ముందు వరస లో ఉండే బాల్కొండ పట్టణంలోని దాస్ హన్మాన్ కమిటీ ఆధ్వర్యంలో మరొక అద్భుత కార్యక్రమం జరిగింది.బాల్కొండ పట్టణంలో తారక మంత్రం మార్మోగింది. శ్రావణమాసము అఖండ జ్యోతి ని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ సంకీర్తన కార్యక్రమం కనుల విందుగా జరిగింది.ఏకంగా 86వేల 400 సెకండ్ల పాటు ( 24 గంటలు) చేపట్టిన ఈ మహత్తర సంకీర్తన కార్యక్రమంకు విశేష ఆదరణ లభించింది.చిన్న,పెద్ద తేడా లేకుండా భక్తులు భక్తి పరవశ్యంలో మునిగి తేలారు. ఒకరోజు పాటు జరిగిన ఈ తారక మంత్ర ఉచ్చారణలో బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర,మదర్ తెరిసా,నవీన్ విద్యానికేతన్,భాష్యం, ఆక్స్ఫర్డ్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు ఠాగూర్ బలరాం సింగ్,బిబిసి సాయిలు, తోట చిన్నయ్య,ఠాకూర్ రాము,కమ్మరి రాజేశ్వర్,భూషణ్ కిట్టు,అంబటి కిషన్, కటకము రవి,శ్రీనివాస్, సర్పంచ్ గాండ్ల రాజేష్, మాజీ సర్పంచ్ తౌటు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారుల సంఘం



**ం౦ంధర్పల్లి (ప్రజా జ్యోతి) ఆగస్టు 22** జిల్లా పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో ధర్పల్లి సర్కిల్ పరిధిలోని సురేష్ బండారి (హెచ్. సి 1734) కార్య నిర్వాహక సభ్యునిగ గెలుపొందారు ప్రస్తుతం ఆయన సిరికొండ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గ విధులు నిర్వహిస్తున్నాడు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతు పోలీస్ శాఖ ఉన్నతాధికారుల సహకారంతో తోటి సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నరు తనపట్ల ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు విజయానికి కృషి చేసిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా కీర్తిశేషులు నునుగొండ అంజయ్య సార్ ద్వాదశ దినకర్మ సంస్మరణ సభ



**ముప్కాల్, ప్రజాజోతి, ఆగస్టు 22** రిటైర్డ్ ఉపాధ్యాయులు, సేవామూర్తి, స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ కీర్తిశేషులు నునుగొండ అంజయ్య సార్ గారి ద్వాదశ దినకర్మ సంస్మరణ సభ ముప్కాల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.అంజయ్య సార్ ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా, స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ గా ఎంతోమంది క్రీడాకారులను తీర్చిదిద్ది జాతీయ స్థాయికి తీసుకెళ్లారని, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారని వక్తలు కొనియాడారు. ముప్కాల్ గ్రామ అభివృద్ధికి, అనేక సేవా కార్యక్రమాలకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాత్రి అయితే చాలు అంటూ రెచ్చిపోతున్న ఇసుక మాఫియా..

**డోంగ్లి ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా భారీ సంఖ్యలో రోజు కు 15 ట్రాక్టర్లతో ద్వారా అక్రమంగా ఇసుకను తరలించి,సొమ్ము చేసుకుంటున్నారు ఇసుక వ్యాపారులు.లింబూర్ నుంచి డోంగ్లి,సొనల,మద్నూర్ వరకు కూడా భారీ మొత్తంలో ఇసుకను అక్రమంగా తరలిస్తూ పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు,ఇసుక మాఫియా

చెక్ పోస్ట్ బంద్ ఉండడం వల్ల జోరుగా అక్రమ రవాణా

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని సిర్పూర్ గ్రామంలోని చెక్ పోస్ట్ ఇసుక మాఫియా వలకు వరంగా మారింది.ఇక తమకు అడ్డేలేదన్నట్లుగా ఇసుక వ్యాపారులు జోరుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఇక్కడి నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను డోంగ్లి, సొనల,మద్నూర్ వరకు తరలించి భారీ మొత్తంలో విక్రయిస్తున్నారు.ఇసుక మాఫియా వలకు అడ్డు చెప్పేవారు లేకుండా పోయారు. ఇదే అదునుగా భావించిన అక్రమ వ్యాపారులు..పెద్ద ఎత్తున ఇసుకను తరలించి, సొమ్ము చేసుకుంటున్నారు........

డ్రైవర్లు మైనర్లే... ర్యాష్ డ్రైవింగ్.!

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లు మైనర్లే. మైనర్ డ్రైవర్ల ద్వారానే ఇసుక మాఫియా యథేచ్ఛగా



కొనసాగుతోంది. అంతేకాదు.. ట్రాక్టర్ల ను నడిపే మైనర్లు ఓ చేతితో ఫోన్ మాట్లాడుతూ.. మరో చేతితో మాత్రమే డ్రైవింగ్ చేస్తూ.. అది కూడా ఓవర్ స్పీడ్తో నడపడం ద్వారా ఇతర వాహనదారులను భయాందోళనకు గురిచేస్తున్నారు. ఇసుక ట్రాక్టర్ యజమాని, ఇసుక డ్రైవర్తో ఫోన్లో టచ్లో ఉంటూ.. పట్టణంలో గస్తీ కాస్తూ.. వారి ట్రాక్టర్ పట్టణం దాటే వరకు అక్కడి తాజా పరిస్థితులను వివరిస్తూ.. ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తూ ట్రాక్టర్లను సేఫ్గా పట్టణం దాటిస్తున్నారు. ఈ తతంగం మొత్తం ఇసుక మాఫియా కనుసన్నల్లోనే జరుగుతున్నప్పటికీ.. వీరిని కట్టడి చేయడంలో అధికారులు విఫలమవుతున్నారు.

నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లతో ఇసుక అక్రమ రవాణా.!

ఇసుకను అక్రమంగా తరలించే ట్రాక్టర్ల కు కనీసం నెంబర్ ప్లేట్ కూడా ఉండటం లేదు. ఓ వైపు మైనర్లు డ్రైవర్లు, మరోవైపు.. నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లతో సిర్పూర్ గ్రామ నుంచి మద్నూర్ భారీ స్థాయిలో ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. ఈ విధంగా అక్రమంగా తరలించిన ఇసుకను భారీ మొత్తంలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఇసుక మాఫియా వలు ఇంటి ని నిర్మించుకునే పేద, మధ్య తరగతి ప్రజలపై ఇసుక పెద్ద భారంగా మారుతోంది. ఓ వైపు ప్రభుత్వం టోకెన్ సిస్టమ్ను అమలు చేయకపోవడం ఇసుక దారులకు వరంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సైతం ఇసుక దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో ఇళ్లను నిర్మించుకునే సాధారణ ప్రజలకు ఇసుక తిప్పలు తప్పడం లేదు.మరి ఇప్పటికైనా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించి,ఇసుక మాఫియా కు చెక్ పెట్టాలనిల పలు గ్రామ ప్రజలు వాహనదారులు కోరుతున్నారు,.

# వెంచిర్యాల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.



**ముప్కాల్, ప్రజాజోతి, ఆగస్టు 22** వెంచిర్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అధికారులు అందజేశారు. కొత్త కార్డులతో రేషన్ పంపిణీ మరింత పారదర్శకంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మల రాజమణి శ్రీనివాస్, ఉప సర్పంచ్ అన్నపూర్ణ, వార్డు సభ్యులు, జిపిఓ,పంచాయతీ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శిఖర ప్రతిష్టాపన



**నస్రుల్లాబాద్, ప్రజాజ్యోతి ఆగస్టు 22:** కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలోని నెమిలి గ్రామంలో గల హనుమాన్ ఆలయంలో శిఖర ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. రెండు రోజులుగా ఆలయంలో హోమం కార్యక్రమాలను నిర్వహించారు. పురోహితులు వెంకటరమణ ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య హనుమాన్ ఆలయ శిఖర ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాంగోపాల్, మాజీ సర్పంచ్ పందిరి గంగమణి భూమేష్, ఎంపీటీసీ హనుమాన్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సలాబత్పూర్ ఆలయానికి పోటెత్తిన భక్తులు



**డోంగ్లి ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** శ్రావణమాసం సందర్భంగా మూడు రాష్ట్రాల (తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక) భక్తులు సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయానికి పోటెత్తారు. దూర ప్రాంతాల నుండి భక్తులు భజన, కీర్తనలతో పాదయాత్ర ద్వారా ఆలయానికి చేరుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. క్యూ లైన్ ల ద్వారా తమ మొక్కులు చెల్లించుకున్నారు. నైవేద్యాలు, అర్చనలు చేయించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు భారీ ఎత్తున అన్నదనా కార్యక్రమాలను చేపట్టారు.

# కోటగిరి మండలం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక.



**కోటగిరి ,ఆగస్టు 22 ,ప్రజా జ్యోతి :** కోటగిరి మండల కేంద్రంలోని ఏబీఆర్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు కోటగిరి మండలం నూతన కమిటీకి ఎన్నికకు ముఖ్యఅతిథిగా నిజామాబాద్ ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి హాజరయ్యారు బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు సోంపుర్ పోచీరం ఆధ్వర్యంలో శనివారం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఎన్నికలలో అధ్యక్షులుగా కొండాపూర్ పోశెట్టి, కోటగిరి. ఉపాధ్యక్షులుగా తములూర్ శీను, ఏతొండ. బేగం శంకర్, లింగాపూర్. గడ్డం కీసర్ల కుమార్, యాద్గార్ పూర్. ప్రధాన కార్యదర్శిగా కర్రెవారి శ్రీకాంత్, ఏ క్లాస్ పూర్. గూడ సాయి బాబా, బస్వాపూర్. ఎడ్ల సాయిలు, రాంపూర్. ఎడ్ల శంకర్, ఎక్లాస్పూర్. కోశాధికారిగా కన్నం శ్రీనివాస్, కోటగిరి. కార్యవర్గ సభ్యులుగా మేత్రి రాజు, కన్నం సాయిలు, మల్లె శ్రీనివాస్ రేణి, ప్రశాంత్, కొత్తపల్లి. గడ్డం శివకుమార్, యాద్కర్పూర్. మండల ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

--సైబర్ మోసానికి గురైతే 1930 సమాచారం అందించాలి

--ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు



**సదాశివనగర్, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి--డ్రగ్స్ నిర్మూలనపై సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామంలో పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు అని ఎస్సై పుష్పరాజ్. తెలిపారు. సైబర్ మోసాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. సైబర్ నేరాల నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, గంజాయి మరియు డ్రగ్స్ నిర్మూలనపై పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్కు స్పందించవద్దని, అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్ ద్వారా మాయమాటలు చెప్పి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ తదితర వివరాలను సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్లైన్కు సమాచారం అందించాలని సూచించారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా డబ్బును నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ప్రయాణించాలని మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్ఫోన్ వినియోగించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలి యువత గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి అలవాట్లను అలవర్చుకుని తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో నిర్వహించే పండుగలు, వేడుకలను ప్రజలందరూ ప్రశాంతంగా, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ సీఐ బి. సంతోష్ కుమార్, ఎస్సై ఎం. పుష్పరాజ్, సర్పంచ్ లోకోటి సుబ్బారావు, ఉపసర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, సైబర్ క్రైమ్ వారియర్ సంజయ్ కుమార్, వార్డు సభ్యులు, వీడీసీ పాలకవర్గ సభ్యులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సోషల్ ఆడిట్ వాయిదా: ఎంపీడీఓ



**డోంగ్లి ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** మద్నూర్ మండల కేంద్రంలో శనివారం జరగాల్సిన ఉపాధి హామీ పథకం 17వ ప్రజా వేదిక కార్యక్రమం వాయిదా పడినట్లు మండల ఎంపీడీఓ సాయిలు ఒక ప్రకటన ద్వారా విలేకరులకు తెలిపారు. 2025-26 సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనుల సోషల్ ఆడిట్ కు గ్రామీణ అభివృద్ధి పిడి అనివార్య కారణాలతో హాజరు కాలేకపోయారు. ఈ మేరకు వాయిదా వేసినట్లు ఎంపీడీవో తెలిపారు. తదుపరి ప్రజా వేదిక కార్యక్రమం ఎప్పుడు నిర్వహిస్తామ నే త్వరలోనే తెలియజేస్తామని చెప్పారు.

# అన్నా బాహు సాఠే జయంతి వేడుకలు !



**డోంగ్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని లింబూర్ (వాడి) గ్రామంలో లోక్ సాహిర్ అన్నా భావు సాఠే జయంతి ని గ్రామ సర్పంచ్ సుజాత శివ రెడ్డి,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శనివారం జయంతి సందర్భంగా అన్నా బాహు సాఠే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం గ్రామ సర్పంచ్ సుజాత శివ రెడ్డి, మాట్లాడుతూ.......ఆధిపత్య వర్గాల ధోరణితో బహుజనుల ను విద్యకు దూ రం చేసిందన్నారు.అయి నప్పటికీ జ్యోతి బాపూలే,బీ ఆర్.డాక్టర్ అంబేద్కర్ వంటి ఎందరో మహానీయులు విద్యావంతులుగా మారి సమాజానికి వెలుగులు పంచారన్నారు.వారిలో అన్నా బాహు సాఠే ఒకరని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత శివ రెడ్డి,ఉప సర్పంచ్ సంతోష్, గ్రామ పెద్దలు,వార్డ్ సభ్యులు, యువకులు,మహిళలు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# నూనెగింజలు ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన




**ఎల్లారెడ్డి, ఆగస్టు -22(ప్రజా జ్యోతి )** మండలంలోని మాచాపూర్ గ్రామంలో శనివారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఏటీఎంఏ ) ఆధ్వర్యంలో నూనెగింజల సాగు, ఆయిల్ పామ్ సాగుపై రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రాబోయే సీజన్లలో రైతులు నూనెగింజల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. తక్కువ పెట్టుబడి, తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించవచ్చని, ఫామ్ పాండ్స్ నిర్మించుకుని నీటి ఎద్దడి నుండి బయటపడాలని తెలిపారు. గ్రామాల వారీగా ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంచి స్థిరమైన వ్యవసాయం చేయాలని పిలుపునిచ్చారు.ఆయిల్ పామ్ (హెచ్ సీఎల్ ) ఎగ్జిక్యూటివ్ (ఎస్ఆర్ )సీనియర్ మేనేజర్ వనోజు రెడ్డి మాట్లాడుతూ... ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విధానాలు, సాగు మెళకువలు, అధిక దిగుబడులు పొందే పద్ధతులపై రైతులకు వివరించారు.మండల వ్యవసాయాధికారి శోభ మాట్లాడుతూ రైతులు నూనెగింజల సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు.అనంతరం మాచాపూర్ గ్రామంలోని ఆయిల్ పామ్ పంట క్షేత్రాన్ని అధికారులు, రైతులు ప్రత్యక్షంగా సందర్శించి క్షేత్ర స్థాయిలో సలహాలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాచాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ , వ్యవసాయ విస్తరణ అధికారులు రాజగౌడ్, ముఖీత్, రవీందర్, రవికుమార్, రైతులు నర్సింహారెడ్డి, అంజయ్య, రామకృష్ణ, హరికృష్ణ, ఇసాక్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# బీర్కూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా అరిగే ధర్మతేజ



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 22:** బీర్కూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా అరిగే ధర్మతేజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా రేంజర్ల అనిల్, ప్రధాన కార్యదర్శిగా కవిత పండరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అరిగే ధర్మతేజ మాట్లాడుతూ మండలంలోని సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. సర్పంచులందరినీ సమన్వయం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక సందర్భంగా సభ్యులు ధర్మతేజకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రేంజర్ల అనిల్, సుధరాణి రాములు, ప్రధాన కార్యదర్శి కవిత పండరి, శ్రీనివాస్, రమేష్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షణ

-- హెచ్ పి వి టీకా కల్పిస్తుంది
-- డా. ఎం. సురేష్




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్ పి వి టీకా ఎంతో ముఖ్యమైనది. రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇప్పటివరకు 34% టీకా కవరేజ్ సాధించాము.మొత్తం 385 మంది అర్హత కలిగిన బాలికల్లో 136 మంది ఇప్పటికే టీకా తీసుకున్నారు. అయితే టీకా కవరేజ్ ఇంకా పెరగాల్సిన అవసరం ఉంది. ప్రజలందరూ టీకా ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాలి. ఈ యొక్క టీకాకు అర్హత...!

**14 సంవత్సరాల వయస్సు ఉన్న బాలికలు మాత్రమే హెచ్ పి వి టీకా తీసుకోవడానికి అర్హులు.**

అర్హత కలిగిన ప్రతి బాలిక తప్పనిసరిగా ఆరోగ్య కేంద్రానికి వచ్చి టీకా తీసుకోవాలని కోరారు. అర్హత కలిగిన బాలికలందరికీ టీకా అందేలా తల్లిదండ్రులు, ప్రజలు సహకరించాలి. టీకా సురక్షితమైనది. సాధారణంగా తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు ఉండవు. టీకా గురించి ఉన్న అపోహలను నమ్మకుండా, ఆరోగ్య సిబ్బంది సూచనలను పాటించి అర్హత కలిగిన బాలికలకు టీకా వేయించాలి.టీకా తీసుకుందాం గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారిద్దాం అని తెలిపారు.

# సిఆర్పి కి సన్మానం




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)** జిల్లా స్థాయి ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో , డీఈవో మల్లికార్జున్ చేతులమీదుగా ఉత్తమ సిఆర్పి గా మహమూద్ ను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పి లు, ఎంఐఎస్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఐఆర్పిలు, పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్ చోరీ ముఠా గుట్టురట్టు మరో నిందితుడు అరెస్ట్..

-మద్నూర్, జుక్కల్, పెద్దకొడపగల్, బిచ్కుంద, పిట్లం మండలాల్లో వరుస ట్రాన్స్ ఫార్మర్ చోరీలు
-సాంకేతిక ఆధారాలతో నిందితుల గుర్తింపు
పనిముట్లు, కత్తి, బైక్, నగదు స్వాధీనం



**డోంగ్లి ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో వరుసగా జరుగుతున్న ట్రాన్స్ ఫార్మర్ చోరీలకు పాల్పడుతున్న ముఠా గుట్టును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో మరో నిందితుడు భీమ్రావును అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. సాంకేతిక ఆధారాలు, ఇతర సమాచారాన్ని విశ్లేషించి నిందితుల కదలికలపై నిఘా ఏర్పాటు చేసి పోలీసులు ఈ ముఠాను గుర్తించారు. మద్నూర్ మండలం లచ్చన్ గ్రామానికి చెందిన జాదవ్ దత్తు తన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి 5 గ్రాముల బంగారం, రూ.15 వేల నగదు అపహరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మద్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాన్సువాడ డీఎస్పీ శ్రీ విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలను పరిశీలించడంతో పాటు నిందితుల కదలికలపై ప్రత్యేకంగా నిఘా పెట్టారు. ఈ క్రమంలో సలాబత్పూర్ చెక్ పోస్ట్ వద్ద మద్నూర్ ఎస్ఐ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బైక్పై అనుమానాస్పదంగా వచ్చిన వ్యక్తిని పోలీసులు విచారించారు. విచారణలో అతను లచ్చన్ గ్రామంలో జరిగిన చోరీకి పాల్పడినట్లు అంగీకరించడంతో పాటు, మరికొందరితో కలిసి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్ చోరీలకు పాల్పడుతున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.ఐదుగురితో కలిసి చోరీల ముఠా నిందితుడు భీమారావు, అర్జున్, సుభాష్, కరీం, సునీల్ కలిసి ముఠాగా ఏర్పడి మద్నూర్, జుక్కల్, పెద్దకొడపగల్, బిచ్కుంద, పిట్లం మండలాల్లో వరుసగా ట్రాన్స్ ఫార్మర్ చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. ట్రాన్స్ఫార్మర్ల నుంచి కాపర్ను దొంగిలించి ఔరంగాబాద్లో విక్రయించేవారని, విక్రయం ద్వారా వచ్చిన నగదును ముఠా సభ్యులు సమానంగా పంచుకునేవారని పోలీసులు తెలిపారు. అలాగే నిందితుడు భీమరావుపై నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే 22 ట్రాన్స్ ఫార్మర్ చోరీ కేసులు నమోదైనట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.స్వాధీనం చేసుకున్న వస్తువులు ట్రాన్స్ ఫార్మర్ విప్పేందుకు ఉపయోగించే పనిముట్లు నేర సమయంలో అడ్డువచ్చే వారిని బెదిరించేందుకు ఉపయోగించిన కత్తి నేరానికి ఉపయోగించిన బైక్ చోరీ సొత్తు విక్రయం ద్వారా వచ్చిన నగదులో మిగిలిన రూ.2,000 భీమ్రావును అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. ఈ కేసులో ఇప్పటికే అర్జున్, సునీల్, కరీం, సుభాష్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు వరుస ట్రాన్స్ ఫార్మర్ చోరీలకు పాల్పడుతున్న ముఠాను సాంకేతిక ఆధారాలతో గుర్తించి నిందితులను అరెస్ట్ చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన మద్నూర్ ఎస్ఐ, పిట్లం ఎస్ఐ, పెద్దకొడపగల్ ఎస్ఐలతో పాటు కానిస్టేబుళ్లు విఠల్, విష్ణు, వెంకటేళ్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# 19వ వార్డులో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

**1,200 కుటుంబాలకు డిజిటల్ రేషన్ కార్డుల అందజేత -- లబ్ధిదారుల్లో హర్షం**




**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల పరిధిలోని 19వ వార్డు గుమస్తా కాలనీలో అర్హులైన లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా 19వ వార్డుకు వచ్చిన కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. రేషన్ కార్డులు పొందిన కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలిపారు.

గుమస్తా కాలనీలోని 19వ వార్డుకు మొత్తం 1,200 డిజిటల్ రేషన్ కార్డులు అందినట్లు నిర్వాహకులు తెలిపారు. వచ్చిన కార్డులన్నింటినీ అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. గతంలో రేషన్ కార్డులకు సంబంధించిన వివరాలను భద్రపరచడంలో ఎదురైన ఇబ్బందులకు డిజిటల్ విధానం ద్వారా పరిష్కారం లభించనుందని, లబ్ధిదారుల వివరాలు మరింత పారదర్శకంగా నమోదు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.

డిజిటల్ రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమ కుటుంబాలకు సంబంధించిన రేషన్ కార్డులు అందడంతో ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు మరింత సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమని పలువురు అన్నారు.

ఈ సందర్భంగా 19వ వార్డు కౌన్సిలర్ భాను ప్రకాశ్, జీపీఓ భూమేష్, రేషన్ డీలర్ తిరుపతి తదితరులు కలిసి లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు. కార్డుల పంపిణీ ప్రక్రియను సక్రమంగా నిర్వహిస్తూ, లబ్ధిదారులకు అవసరమైన వివరాలను తెలియజేశారు. రేషన్ కార్డులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, కార్డుకు సంబంధించిన వివరాల్లో ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు కీలకం**

ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ముఖ్యమైన ఆధారంగా ఉంటుందని ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రతతో పాటు ప్రభుత్వం అందించే వివిధ ప్రయోజనాలు సక్రమంగా అందేలా డిజిటల్ రేషన్ కార్డుల ప్రక్రియను చేపట్టినట్లు పేర్కొన్నారు. డిజిటల్ విధానం వల్ల లబ్ధిదారుల వివరాలను సులభంగా గుర్తించడంతో పాటు, సేవలను మరింత పారదర్శకంగా అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

**అర్హులందరికీ ప్రయోజనాలు అందేలా చర్యలు**

19వ వార్డులో 1,200 డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ పూర్తిచేయడం ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు చేరువయ్యాయని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అర్హత ఉన్న ఏ కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. కార్డుల పంపిణీ సందర్భంగా కాలనీలో సందడి నెలకొంది. లబ్ధిదారులు తమ డిజిటల్ రేషన్ కార్డులను స్వీకరించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్, సిబ్బంది, స్థానిక ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాగ్నా వంతెనపై మళ్లీ రంధ్రం.. నాణ్యతపై అనుమానాలు!

**వికారాబాద్ :** తాండూరు పట్టణ సమీపంలోని కాగ్నా నదిపై నిర్మించిన వంతెనపై మరోసారి రంధ్రం ఏర్పడటం కలకలం రేపింది. గతేడాది జూలైలో ఇదే వంతెనపై రంధ్రం ఏర్పడగా.. తాజాగా శుక్రవారం మరోసారి రంధ్రం పడింది. సుమారు ఐదేళ్లుగా ఈ వంతెనపై రాకపోకలు సాగుతున్న నేపథ్యంలో రెండుసార్లు రంధ్రాలు ఏర్పడటంపై వాహనదారులు, స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గతేడాది జూలై చివర్లో కాగ్నా వంతెన రహదారిపై రంధ్రం ఏర్పడింది. దీంతో సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో మరమ్మతులు చేపట్టారు. మరమ్మతులు పూర్తయి ఏడాది కూడా గడవకముందే తాజాగా మరోసారి రంధ్రం ఏర్పడటం వంతెన నిర్మాణ నాణ్యతపై ప్రశ్నలు తలెత్తేలా చేసింది. రహదారిపై ఏర్పడిన రంధ్రం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకో కుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. రంధ్రం ఏర్పడిన ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనదారులు అటువైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు కోరుతున్నారు. వంతెనపై రంధ్రం ఏర్పడిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే సోదరుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆర్అండ్‌బీ అధికారులు, నేషనల్ హైవే కాంట్రాక్టర్లను పిలిపించి పరిస్థితిపై చర్చించారు. వాహనదారులు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. వంతెన పనులు ఎవరు చేశారనేది ప్రస్తుతం ముఖ్యమైన విషయం కాదని, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ముందుగా భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. పక్కనే మరో వంతెన నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని, రెండు వంతెనల్లోనూ ఏవైనా లోపాలు ఉన్నట్లు గుర్తిస్తే వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. కాగ్నా వంతెనపై వరుసగా రంధ్రాలు ఏర్పడుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు వంతెనను పూర్తిస్థాయిలో పరిశీలించి నిర్మాణ నాణ్యతపై సాంకేతిక పరీక్షలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు

# బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ 2026 పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్** బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ డెవల్ప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'యంగ్ ఫిల్మ్ మేకర్ ఛాలెంజ్ 2026 – సీజన్ 2' పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను శనివారం ఎఫ్డీసీ ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, ఎఫ్డీసీ ఈడీ కిషోర్ బాబులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిం, పాటల పోటీలు ఉంటాయన్నారు. ఈ సారి కొత్తగా జానపద పాటలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ఇన్ఫ్లుయెన్సర్ల వీడియోస్, వ్యాసాలు (ఆర్టికల్స్) కు చోటు కల్పించారు. ఈ పోటీ యువ ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా మాట్లాడుతూ ఈ పోటీలు యువతకు భవిష్యత్తులో సినీ రంగంలో అవకాశాలను సృష్టిస్తాయని, సృజనాత్మక కంటెంట్కు వేదికగా నిలుస్తాయని తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, పండగలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు విస్తృత స్థాయిలో ప్రాచుర్యం పొందేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయని అన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ




**సదాశివనగర్, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన నిరుద్యోగ మహిళల లబ్ధిదారులు కుట్టు మిషన్లు పొందవచ్చని మండల ప్రజా పరిషత్ అధికారి సంతోష్ కుమార్. ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ బీసీ మహిళలు కార్పొరేషన్ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు టైలరింగ్ కోసం కుట్టు మిషన్లు పంపిణీ జరుగుతుంది కావున లబ్ధిదారులు మీసేవ ద్వారా అప్లై చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ బిసి మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# అంజనాద్రిలో 41 చాలీసా పారాయణం.. మహా పాదయాత్రకు శ్రీకారం



**నిజాంసాగర్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి శివారులోని అంజనాద్రి క్షేత్రం శ్రావణమాసం రెండో శనివారం భక్తిశ్రద్ధలతో మారుమోగింది. ఈ సందర్భంగా 41 సామూహిక హనుమాన్ చాలీసా పారాయణాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు భక్తులు పాల్గొని హనుమాన్ నామస్మరణతో భక్తి పర్వాన్ని చాటుకున్నారు.తదనంతరం శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా సెప్టెంబర్ 5న ఉదయం 8 గంటలకు అంజనాద్రి క్షేత్రం నుంచి ఎల్లారెడ్డి రామాలయం వరకు మహా పాదయాత్ర నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను భక్తబృందం ఆవిష్కరించింది. అంజనాద్రి క్షేత్రం నుండి ప్రత్యేక పూజలు చేసి నర్సింగరావుపల్లి, వడ్డేపల్లి, మాగి, గోర్గల్, నిజాంసాగర్, సుల్తాన్‌నగర్, బొగ్గుగుడిసె, హసన్‌పల్లి, కల్యాంపేట్ మీదుగా యాత్ర సాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కులమతాలు, రాజకీయాలకు అతీతంగా భక్తులంతా పాల్గొని 11 అడుగులు కలిసి నడిచి మహా పాదయాత్రను విజయవంతం చేయాలని అంజనాద్రి భక్తబృందం పిలుపునిచ్చింది.

# శ్రీ కోదండ రామాలయంలో మహా అన్న ప్రసాద వితరణ




**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 22:** శ్రావణ శనివారం సందర్భంగా బీర్కూర్ శ్రీ కోదండ రామాలయంలో హమాలి యూనియన్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. కార్యక్రమాన్ని నిర్వహించిన హమాలి యూనియన్ సభ్యులకు, వారి కుటుంబ సభ్యులకు శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ, లక్ష్మణ, హనుమంతుల ఆశీస్సులు హమాలి యూనియన్ సభ్యులకు , వారి కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# మొబిలిటీ వ్యాలీని సందర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, డా. మెతుకు ఆనంద్

**వికారాబాద్** మొమిన్‌పేట్ మండలం: ఎన్కతల గ్రామ పరిధిలోని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ంఉఎఎఅ) ఆధ్వర్యంలో ప్రతిపాదిత తెలంగాణ మొబిలిటీ వ్యాలీ ప్రాంతాన్ని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మరియు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ సందర్శించారు.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని స్పీకర్ హామీ ఇచ్చినా అమలు కాలేదని, ఆగిపోయిన మొబిలిటీ వ్యాలీ అభివృద్ధి పనులను వెంటనే

## అధిక్కారమా... అంతర్గత ప్రజాస్వామ్యమా....

# టీ కాంగ్రెస్‌లో ఏం జరుగుతోంది

**హైదరాబాద్ :** తెలంగాణ అధికార పక్షం కాంగ్రెస్‌లో క్రమశిక్షణ అనే పదానికి కొత్త నిర్వచనం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందనే వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి చిన్నారెడ్డి , కొండా సురేఖ వంటి వారికి వరుసగా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ముఖ్యంగా పరకాల నియోజకవర్గం అభ్యర్థిత్వం విషయంలో మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని సవాలు చేస్తూ విమర్శలు గుప్పించారన్న కారణంగా నేరుగా సురేఖకు నోటీసు ఇవ్వడం గాంధీ భవన్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే తన కుమార్తె వ్యాఖ్యలతో తనకేం సంబంధం లేదని కొండా సురేఖ రిప్లై ఇచ్చారు. ఇదే పార్టీలో బహిరంగంగా ప్రభుత్వంపై, అధిష్టానంపై విమర్శలు గుప్పిస్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మాత్రం ఎలాంటి నోటీసూ ఇవ్వకపోవడం వెనుక ఉన్న కారణం ఏమిటన్న ప్రశ్న వినిపిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పలుమార్లు తన అసంతృప్తిని, విమర్శలను బహిరంగంగానే వెళ్లగక్కారు. పార్టీ క్రమశిక్షణా కమిటీ సమావేశాల్లో రాజగోపాల్ రెడ్డి అంశం ప్రస్తావనకు వచ్చినప్పటికీ, ఆయన వ్యాఖ్యలు మా దృష్టికి రాలేదు అని దాటవేసిన కమిటీ పెద్దలు.. ఇప్పుడు మంత్రి కొండా సురేఖ విషయంలో మాత్రం అత్యంత వేగంగా స్పందించి నోటీసులు పంపడం వెనుక పెద్ద రాజకీయ కోణమే ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి అసమ్మతి స్వరాన్ని చూసి మిగతా నేతలు కూడా అదే దారిలోకి వెళుతున్నారనేది నిజమే అయినప్పటికీ, ఆయనను పక్కనపెట్టి కేవలం కొండా సురేఖ, చిన్నారెడ్డి వంటి వారికి మాత్రమే నోటీసులు జారీ చేశారు. ఈ షోకాజ్ నోటీసుల పట్ల నాయకుల్లో ఏమాత్రం భయం లేకపోవడం తెలంగాణ కాంగ్రెస్‌లోని అసలు పరిస్థితికి అద్దం పడుతోంది. కొండా సురేఖ క్యాంప్ కూడా ఈ నోటీసుకు అత్యంత ఘాటుగా, వ్యూహాత్మకంగా రిప్లై ఇచ్చినట్లు తెలుస్తోంది. తన కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలకు తల్లిగా తనకు షోకాజ్ నోటీసు జారీ చేయడం ఏంటని, ఒకవేళ ఇదే సూత్రాన్ని వర్తింపజేస్తే వెంకటరెడ్డి సోదరుడైన రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలకు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కూడా నోటీసులు ఇస్తారా అని సురేఖ వర్గీయులు ఘాటుగా ప్రశ్నిస్తున్నారు. పార్టీలో బిసి నేతలను టార్గెట్ చేస్తున్నారనే భావనను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ పరిణామాన్ని వారు సాధనంగా మార్చుకుంటున్నారు. గాంధీ భవన్ నుంచి జారీ అవుతున్న ఈ షోకాజ్ నోటీసుల వల్ల పార్టీలో క్రమశిక్షణ పెరగకపోగా, నాయకుల మధ్య అంతరం మరింత పెరుగుతోంది. నోటీసులు ఇచ్చే పెద్దలకు కూడా వీటి వల్ల క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పు ఉండదని, ఎవరినీ పార్టీ నుంచి సస్పెండ్ చేసే ధైర్యం అధిష్టానానికి లేదని బాగా తెలుసు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ఇలాంటి అరకొర చర్యల వల్ల వర్గపోరు మరింత ముదిరి పాకాన పడే ప్రమాదం ఉంది. గాంధీ భవన్ కల్చర్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అంటేనే క్రమశిక్షణారాహిత్యం అని అనుకోవడం ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారనే అసంతృప్తి కొండా మురళి, సురేఖ దంపతులతో పాటు వరంగల్, ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతల్లో వ్యక్తమవుతుండగా, దానికి విరుగుడు కనిపెట్టకుండా కేవలం నోటీసుల పేరుతో బెదిరించే ప్రయత్నం చేయడం తుస్సుమంటోంది. డబుల్ స్టాండర్డ్స్ పద్ధతిని స్వయంగా సీఎం, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్



కుమార్ గౌడ్ సరిదిద్దకపోతే.. అంతర్గత ప్రజాస్వామ్యం పేరుతో సాగే ఈ రచ్చ కాంగ్రెస్ గ్రాఫ్‌ను మరింత దిగజార్చడం ఖాయమని కాంగ్రెస్ క్యాడర్ గొణుక్కుంటున్నారు

### చిన్నారెడ్డిని సస్పెండ్ చేయండి

తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, సీనియర్ నేత జి.చిన్నారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వనపర్తి ఎమ్మెల్యే టి. మేఘారెడ్డి నేరుగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఫిర్యాదు చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న చిన్నారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం న్యూఢిల్లీలో తన మద్దతుదారులతో కలిసి ఖర్గేను కలిసిన మేఘారెడ్డి.. చిన్నారెడ్డి పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడుతున్నారని వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తమ ఫిర్యాదుపై ఖర్గే సానుకూలంగా స్పందించారని, నివేదిక ఇవ్వాలని తన కార్యాలయాన్ని ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి అన్ని ఆధారాలు ఇచ్చామని, ఆ కమిటీ చిన్నారెడ్డికి షోకాజ్ నోటీసు జారీ చేసిందని వివరించారు. ఇటీవల వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో జరిగిన ఓ కార్యక్రమంలో చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి కారణమయ్యాయి. 2023 ఎన్నికల్లో డబ్బు కారణంగానే తనకు టికెట్ రాలేదని, అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. పార్టీలో ఉన్నా భరించలేకపోతున్నామని, మరో జీవన్‌రెడ్డిలా తిరుగుబాటు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన పార్టీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు నోటీసులు పంపింది. ఈ పరిణామాల నేపథ్యంలో చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగించేందుకు అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మంత్రి కొండా సురేఖతో పాటు ఆయనపైనా చర్యలు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 23న విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక దీనిపై అధికారిక ఉత్తర్వులు వెలువడొచ్చని తెలుస్తోంది. మరోవైపు, చిన్నారెడ్డికి జారీ చేసిన షోకాజ్ నోటీసును వెనక్కి తీసుకోవాలని ఆయన మద్దతుదారులు గాంధీ భవన్ వద్ద నిరసనకు దిగారు. 48 ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తున్న చిన్నారెడ్డి క్రమశిక్షణ తప్పలేదని, వనపర్తిలో నిజమైన కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయంపైనే ఆయన మాట్లాడారని వాదించారు. ఈ పరిణామాలతో తెలంగాణ కాంగ్రెస్‌లో తలెత్తిన ఈ సంక్షోభంపై అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఆసక్తి నెలకొంది

### సురేఖపై వేటు తప్పదా

తెలంగాణ మంత్రి కొండా సురేఖపై వేటు వేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆమె కుమార్తె చేసిన వ్యాఖ్యల వివాదం, పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత ఈ మేరకు అధికారిక ప్రక్రియ ప్రారంభం కానుంది. కొండా సురేఖ కుమార్తె సుస్మిత ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని అహంకారిగా అభివర్ణిస్తూ, తెలంగాణ కాంగ్రెస్‌ను 'తెలుగుదేశం కాంగ్రెస్'గా మార్చేశారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సురేఖకు షోకాజ్ నోటీసు ఇవ్వగా, తన కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమని, వాటితో తనకు సంబంధం లేదని ఆమె బదులిచ్చారు. అయితే, కుమార్తె వ్యాఖ్యలను ఖండించకపోవడం, సీఎం పాల్గొన్న కార్యక్రమాలకు గైర్హాజరు కావడం వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. ఈ పరిణామాల మధ్య, ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాలకు చెందిన సుమారు 20 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుక్రవారం సమావేశమయ్యారు. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి, పార్టీ నుంచి తక్షణమే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఇలయ్య, ఎమ్మెల్యే వేముల వీరేశం వంటి నేతలు మాట్లాడుతూ.. పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే అంతర్గత విమర్శలపై కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే సురేఖపై చర్యలకు ఉపక్రమించినట్లు సమాచారం. ఈ నిర్ణయాన్ని అధిష్ఠానం ఇప్పటికే సీఎంకు తెలియజేసింది. సీఎం తిరిగి రాగానే గవర్నర్‌కు సిఫార్సు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం తిరిగి రానున్నారు. ఆయన వచ్చాక తుది నిర్ణయం తీసుకుంటారు.

# ఏపీ, తెలంగాణకు రెయిన్ అలర్ట్

**హైదరాబాద్ :** ఏపీ, తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ మేరకు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాబోయే మూడ్రోజుల్లో వానలు కురవనున్నాయి. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించడంతో పాటు బలమైన గాలులు వీచే అవకాశముంది. ఎత్తుకు వెళ్ళే కొద్దీ నైరుతి దిశగా వంగి ఉంది. దీని ప్రభావంతో రాబోయే 24 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం, ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ ? దక్షిణ ఒడిశా తీరాల మీదుగా సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ఆవర్తనం, పైన పేర్కొన్న ఆవర్తనంతో విలీనమైంది. వీటి ఫలితంగా ఏపీలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలను వాతావరణశాఖ జారీ చేసింది. దీని ప్రకారం ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో రాబోయే మూడ్రోజుల పాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిచే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది. రాయలసీమలో ఈరోజు రేపు, ఎల్లుండి తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది. రుతుపవన ద్రోణి ఈరోజు సగటు సముద్ర మట్టం వద్ద అమృత్‌సర్, నజీబాబాద్, హర్దోయ్, ఈశాన్య మధ్యప్రదేశ్, దాని పరిసర ప్రాంతాలపై ఉన్న అల్పపీడన కేంద్రం, జంషెడ్‌పూర్, దీఘాల మీదుగా ప్రయాణించి, అక్కడినుండి ఆగ్నేయ దిశగా ఈశాన్య బంగాళాఖాతం వరకు వ్యాపించి ఉంది. ఇది సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో పశ్చిమ మధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం, అలాగే ఉత్తర ఆంధ్రప్రదేశ్ ? దక్షిణ ఒడిశా తీర ప్రాంతాలపై కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం, పశ్చిమ బెంగాల్-బంగ్లాదేశ్ తీరాలకు ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంపై ఉన్న ఉపరితల ఆవర్తనంలో విలీనమైంది. దీని ప్రభావంతో తెలంగాణలో ఈరోజు కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రేపు, ఎల్లుండి తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉంది. ఈరోజు గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రేపు. ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని ఉత్తర జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు మరియు గంటకు 30 నుండి 40 కి మీ వేగం కలిగిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.



## ఇస్రో పరిశోధన, అత్యాధునిక సాంకేతికతలపై దృష్టి

**శ్రీహరికోట :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇకపై లాంచ్ వెహికల్స్ తయారీ, సాధారణ శాటిలైట్ల తయారీ వంటి కార్యకలాపాల నుంచి ఇస్రో క్రమంగా తప్పుకోనుంది. ఈ బాధ్యతలను ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు అప్పగించనుంది. ఇస్రో పరిశోధన, అత్యాధునిక సాంకేతికత అభివృద్ధి, శాస్త్రీయ ప్రయోగాలు, ప్రత్యేక మిషన్లపై మరింత దృష్టి పెట్టనుంది. ఎకానమీ సమ్మిట్‌లో ఇన్‌స్పేస్ చైర్మన్ డాక్టర్ పవన్ గోయెంకా ఈ విషయాన్ని వెల్లడించారు. "ఇస్రో ఇకపై ఎలాంటి లాంచ్ వెహికల్స్‌ను తయారు చేయదు. వాటి తయారీని ప్రైవేట్ రంగం లేదా ప్రభుత్వ రంగ సంస్థలు చేపడతాయి" అని ఆయన తెలిపారు. ఈ మార్పు ఇప్పటికే ప్రారంభమైంది. చిన్న ఉపగ్రహాలను ప్రయోగించే స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వీ) సాంకేతికత, ఉత్పత్తి హక్కులను బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు బదిలీ చేశారు. తదుపరి దశలో భారత్ ప్రధాన రాకెట్లైన పీఎస్ఎల్వీ (పీఎస్ఎల్వీ), ఎల్వీఎం-3 (ఎల్వీఎం3) సాంకేతికత, తయారీ కూడా ప్రైవేట్ రంగానికి బదిలీ చేసే దిశగా చర్యలు సాగుతున్నాయి. అయితే ఈసారి ప్రభుత్వ రంగ సంస్థలకు బదులుగా ప్రైవేట్ పరిశ్రమలకే అవకాశం కల్పించనున్నట్లు గోయెంకా తెలిపారు. ఇకపై ఇస్రో ఒక తయారీ సంస్థగా కాకుండా ప్రధానంగా పరిశోధన, అభివృద్ధి సంస్థగా పనిచేయనుంది. కొత్త సాంకేతికతలు, శాస్త్రీయ మిషన్లు, ప్రత్యేక ఉపగ్రహాలు, అధునాతన అంతరిక్ష మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించనుంది. ఒక సాంకేతికత అభివృద్ధి చెంది వాణిజ్యపరంగా వినియోగించేందుకు సిద్ధమైన తర్వాత దానిని ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేస్తామని గోయెంకా చెప్పారు. ఇప్పటివరకు ఇస్రోకు చెందిన 120 సాంకేతికతలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం నిర్మిస్తున్న కొత్త లాంచ్ సెంటర్ నిర్వహణ బాధ్యతలను కూడా ప్రైవేట్ రంగానికి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన ఆపరేటర్‌ను వచ్చే నాలుగు లేదా ఐదు నెలల్లో ఖరారు చేసే అవకాశం ఉందని గోయెంకా తెలిపారు. భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను ప్రస్తుతం ఉన్న సుమారు 8 బిలియన్ డాలర్ల నుంచి 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రభుత్వ డిమాండ్, అంతరిక్ష సాంకేతికతను ఇతర రంగాల్లో విస్తృతంగా వినియోగించడం, అంతర్జాతీయ మార్కెట్లలో భారత సంస్థల విస్తరణ కీలకమని గోయెంకా చెప్పారు. ప్రభుత్వం ప్రధాన కస్టమర్‌గా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. రక్షణ శాఖ ఇప్పటికే ప్రైవేట్ సంస్థలకు 31 ఉపగ్రహాల తయారీకి ఆర్డర్ ఇచ్చిందని, ఇదే విస్తృత కార్యక్రమంలో భాగంగా మరో 21 ఉపగ్రహాలను ఇస్రో తయారు చేయనుందని తెలిపారు.

## మేడిగడ్డ బ్యారేజ్
## 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత డొల్ల..
## తేల్చేసిన సీడబ్ల్యూపీఆర్ఎస్ నివేదిక

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ నాణ్యతపై మరో విస్మయకర అంశం వెలుగులోకి వచ్చింది. రెండేళ్ల క్రితం కుంగిపోయిన బ్యారేజీలోని 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత అత్యంత పేలవంగా ఉన్నట్లు పుణేకు చెందిన సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) తన నివేదికలో స్పష్టం చేసింది. బ్యారేజీ పునరుద్ధరణ పనుల అంచనాలో భాగంగా నిర్వహించిన వివిధ పరీక్షల్లో ఈ చేదు నిజం వెల్లడైంది. సీడబ్ల్యూపీఆర్ఎస్ నిర్వహించిన అల్ట్రాసోనిక్ పల్స్ వెలాసిటీ, రీబౌండ్ హ్యామర్ పరీక్షల్లో 7వ బ్లాక్‌లోని 16 నుంచి 21వ సంఖ్య గల పియర్‌లలో కాంక్రీట్ నాణ్యత అత్యంత తక్కువగా లేదా అనుమానాస్పదంగా ఉన్నట్లు తేలింది. ముఖ్యంగా పియర్-19లో గరిష్ఠంగా 73.3 శాతం, పియర్-18లో 65.5 శాతం, పియర్-20లో 61.1 శాతం మేర నాణ్యత లోపాలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. నిర్మాణంలో నాణ్యత లోపించడం, నీటి ప్రవాహ ఉద్ధృతికి కాంక్రీట్‌లో ఖాళీలు ఏర్పడటమే 2023లో ఈ బ్లాక్ కుంగిపోవడానికి ప్రధాన కారణమై ఉండవచ్చని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో, 7వ బ్లాక్ పునరుద్ధరణకు సంబంధించి మరిన్ని లోతైన పరిశీలనలు, అదనపు పరీక్షలు నిర్వహించాలని సీడబ్ల్యూపీఆర్ఎస్ సిఫార్సు చేసింది. అయితే, మేడిగడ్డలోని 1 నుంచి 6 వరకు, 8వ బ్లాక్‌లలో కాంక్రీట్ నాణ్యత సంతృప్తికరంగానే ఉందని నివేదిక వివరించింది. అలాగే, అన్నారం బ్యారేజీలో ఎటువంటి నాణ్యత లోపాలు తలెత్తలేదని, సుందిళ్ల బ్యారేజీలోనూ కాంక్రీట్ నాణ్యత స్థిరంగానే ఉందని నివేదిక వెల్లడించింది.

## సెప్టెంబర్ నాటికి గోదావరి జలాలు

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుస్థిర పారిశ్రామికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సురక్షిత తాగునీరు సరఫరాలను సమతుల్యం చేస్తూ కూటమి ప్రభుత్వం సువర్ణ అధ్యాయానికి చుట్టబోతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్ధాల దాహార్తిని తీరుస్తూ, రాబోయే సెప్టెంబర్ మొదటి వారంలో అనకాపల్లి, విశాఖ పట్నం జిల్లాలకు పవిత్ర గోదావరి జలాలు రప్పిస్తామని అన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అనకాపల్లి జిల్లా కే. కోటపాడు మండలం ఏ కోడూరు గ్రామంలో నిర్వహించిన బహిరంగ ప్రజావేదిక సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి ఉత్తారంధ్ర సమగ్ర అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్ కార్యాచరణను ప్రజల ముందు పెట్టారు. అనకాపల్లిని కేవలం ఒక సంప్రదాయ బెల్లం మార్కెట్‌గా మాత్రమే కాకుండా దేశంలోని అగ్రగామిగా నిలిచే నంబర్ వన్ పారిశ్రామిక సామ్రాజ్యంగా తీర్చిద్దిద్దే బాధ్యతను తాము భుజానికి ఎత్తుకున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వంటి అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను తీసుకు వస్తుంటే కొందరు స్వార్థ రాజకీయ శక్తులు చేస్తున్నప్పుడు తప్పుడు ప్రచారాలను ఆయన తనదైన శైలిలో తిప్పి కొట్టారు. అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే శక్తులు ఎన్ని కుట్రలు చేసినా ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వ ప్రయాణం సాగుతుందని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను, దీర్ఘకాలిక మౌలిక వసతుల అభివృద్ధిని సమతుల్యం చేస్తూ స్వర్ణాంధ్ర సుస్థిర ప్రస్థానాన్ని ముందుకు తీసుకెళ్తామని ఆయన భరోసా ఇచ్చారు.

## గచ్చిబౌలిలో ఘోర ప్రమాదం
## కూలిన ఐదంతస్తుల భవనం



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఘోర ప్రమాదం జరిగింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. భవనం కూలి భారీ శబ్ధం రావడంతో భయపడిపోయిన స్థానిక జనాలంతా అక్కడి నుంచి దూరంగా పరుగులు పెట్టారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఘోర ప్రమాదం జరిగింది. అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ భవనం కూలిపోవడంతో ఓ వ్యక్తి మరణించగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గాయపడిన వ్యక్తిని హాస్పిటల్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. అంజయ్యనగర్‌లో నాలను అనుకుని అక్రమంగా తక్కువ స్థలంలో ఓ వ్యక్తి ఏడు అంతస్తులతో ఓ భవన నిర్మాణం చేపట్టారు. కేవలం 50 గజాల స్థలంలోనే దాదాపు ఏడు అంతస్థుల నిర్మాణం చేపట్టారు. దీంతో భవన నిర్మాణం పూర్తి కాకుండానే అది కుప్పకూలింది. శనివారం మధ్యాహ్నం సరిగ్గా ఒంటి సమయంలో నిర్మాణంలో ఉన్న ఆ భవనం ఒక్కసారిగా కూలిపోయింది. యజమాని అత్యాశకు పక్కనే ఉన్న నిర్మాణాలు సైతం పాక్షికంగా కూలిపోయాయి. నిర్మాణంలో ఉన్న భవనం కూలి పక్కనే వైట్ ఫీల్డ్ రోడ్డులో ఉన్న మరో అపార్ట్మెంట్ పై పడిపోయింది. దీంతో ఆ భవనం సైతం దెబ్బతిన్నది. భవనం కూలినప్పుడు వచ్చి భారీ శబ్ధం విని స్థానికి జనాలు భయంతో బయటకు పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి కూడా మరణించిచగా.. రమణారెడ్డి అనే వ్యక్తి గాయపడినట్టు సమాచారం. ఇక ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఇంకా ఎవరైనా చిక్కుకున్నారా? అని తెలుసుకునేందుకు వాటిని తొలగిస్తున్నారు

## సంపాదకీయం

# బీజేపీ ఉచ్చులోనే కాంగ్రెస్

రాజకీయాలలో అత్యంత ప్రమాదకరమైన విషయం ప్రత్యర్థి చూపించే దారిలో ప్రయాణించడం. శత్రువు విసిరిన వ్యూహంలో చిక్కుకుని, అతను నిర్దేశించిన మైదానంలోనే పోరాడటానికి సిద్ధపడటం ఆత్మహత్యాసదృశం!"కాంగ్రెస్ పార్టీ గత పన్నెండేళ్లుగా ఇదే చేస్తోంది. ఇప్పటికీ తెలుసుకోలేకపోతోంది. రాజకీయం అనేది ఎవరూ ప్రత్యేకంగా నేర్పే విద్య కాదు. మారుతున్న పరిణామాలను గ్రహించి, ప్రత్యర్థి వేసే ఎత్తులకు పైఎత్తులు వేస్తూ సమాజంలోని అన్ని వర్గాలను తమవైపు తిప్పుకోవడమే ప్రజాస్వామ్యంలో ఏ రాజకీయ పార్టీకైనా ప్రాణాధారం. కానీ, దేశాన్ని దశాబ్దాల పాటు ఏలిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి నేడు ఆ ప్రాథమిక రాజకీయం కూడా చేతకావడం లేదనేది బహిరంగ రహస్యంగా మారింది. ఒకవైపు స్పష్టమైన హిందూత్వ పోలరైజేషన్‌తో ముందుకు వెళ్తున్న భారతీయ జనతా పార్టీ , మరోవైపు కాంగ్రెస్‌ను కేవలం ముస్లింల పార్టీ గా చిత్రించే వ్యూహాన్ని అత్యంత ప్రతిభావంతంగా అమలు చేస్తోంది. ఈ విషయం తెలిసి కూడా కాంగ్రెస్ నాయకత్వం ప్రతిసారీ బీజేపీ వేస్తున్న ఆ రాజకీయ ట్రాప్‌లోనే పడిపోతూ తన ఓటు బ్యాంకును, ఉనికిని కోల్పోతోంది.పోటీ ప్రపంచంలో ప్రత్యర్థి వేసే ముల్లును అదే ముల్లుతో తీయాలి తప్ప, ఆ ముల్లుపైనే అడుగులేస్తూ వెళ్లడం వివేకం అనిపించుకోదు. బీజేపీ తనపై వేస్తున్న ముస్లిం లీగ్ తరహా భావజాల ముద్రను సమర్థవంతంగా తిప్పి కొట్టలేకపోతే, రాబోయే రోజుల్లో మిగిలిన కొద్దిపాటి ప్రాతినిధ్యాన్ని కూడా కోల్పోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం మేధోపరమైన వ్యూహాల పేరుతో సాధారణ ప్రజల ప్రాథమిక ఆకాంక్షలకు, జాతీయ భావనలకు దూరంగా జరిగే కొద్దీ కాంగ్రెస్ తన సాంప్రదాయ ఓటు బ్యాంకును మరింత వేగంగా కోల్పోతూనే ఉంటుంది.ఇటీవలి ఎన్నికల విశ్లేషణల ప్రకారం కాంగ్రెస్ సాధిస్తున్న మెజారిటీ విజయాలు, ఓట్లు ఎక్కువగా వచ్చే ప్రాంతాలు మైనారిటీ జనాభా ఉన్నవే. బీజేపీ చేస్తున్న పోలరైజేషన్ ట్రాప్‌లో కాంగ్రెస్ నేరుగా వెళ్లి చిక్కుకోవడానికి నిదర్శనంగా వందేమాతరం' జాతీయ గేయం చుట్టూ జరుగుతున్న వివాదం నిలిచింది. రవీంద్రనాథ్ ఠాగూర్, మహాత్మా గాంధీలు నాటి రోజుల్లో సూచించిన అంశాలను సరికొత్త రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా రీ-ఫ్రేమ్ చేసుకోవడంలో కాంగ్రెస్ విఫలం అయింది. ప్రత్యర్థి విసిరిన భావజాల ఎరలో పడి, తన సార్వజనీన జాతీయ ప్రతిష్ఠను కోల్పోతూ మైనారిటీల తుది శరణాలయంగా మాత్రమే మిగిలిపోయేలా కాంగ్రెస్ స్వయంకృత అపరాధం చేస్తోంది. గతం నుంచి పాఠాలు నేర్చుకోకుండా ఆనాటి పొరపాట్లనే మళ్లీ పునరావృతం చేయడం వల్ల, కాంగ్రెస్ పార్టీ భారతీయ ప్రజాస్వామ్యంలో తన ప్రధాన ప్రత్యామ్నాయ శక్తిననే హోదాను మరింత వేగంగా కోల్పోతోంది. భారత రాజకీయాల్లో నరేంద్ర మోదీ, అమిత్ షాల నాయకత్వంలో బీజేపీ అమలు చేసిన సామాజిక సమీకరణాల వ్యూహం అపూర్వమైన విజయాన్ని సాధించింది. దేశాన్ని దశాబ్దాల పాటు ఏకఛత్రాధిపత్యంగా ఏలిన కాంగ్రెస్ నిర్మించుకున్న సామాజిక పునాదిని ఈ వ్యూహం క్రమంగా, శాశ్వతంగా ధ్వంసం చేసింది. ఒకప్పుడు సమాజంలోని అన్ని వర్గాలను తన గొడుగు కిందకు తెచ్చుకున్న కాంగ్రెస్, నేడు తన సాంప్రదాయ ఓటు బ్యాంకులను ఒకటొకటిగా కోల్పోతూ తీవ్ర రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయింది. చారిత్రకంగా కాంగ్రెస్‌కు వెన్నుదన్నుగా నిలిచిన ఉన్నత వర్గాలు, పట్టణ మధ్యతరగతి ప్రజలను బీజేపీ అత్యంత చతురతతో తనవైపు తిప్పుకుంది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య సామాజిక వర్గాలతో పాటు వేగంగా ఎదుగుతున్న ఉపాధి ఆధారిత పట్టణ సమాజంలో సుపారిపాలన, ఆర్థిక వృద్ధి, సాంస్కృతిక జాతీయవాదం అనే నినాదాలతో బీజేపీ గట్టి నమ్మకాన్ని నింపింది. కాంగ్రెస్ ప్రతిపాదించే సెక్యులరిజం కేవలం కొన్ని వర్గాలను సంతృప్తి పరచడానికే పరిమితమైందనే భావనను బలంగా ప్రచారం చేయడంలో అధికార పక్షం విజయం సాధించగా, ఈ నిర్ణయాత్మక ఓటు బ్యాంకు కాంగ్రెస్ చేజారి బీజేపీకి శాశ్వత బలగంగా మారింది.కాంగ్రెస్ విధానాల పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్న ఓబీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాలను చేరదీయడం బీజేపీ వేసిన అతిపెద్ద వ్యూహాత్మక ఎత్తుగడ. ప్రాంతీయ పార్టీల ఆధిపత్యం, కాంగ్రెస్ ఆత్మరక్షణ వైఖరి వల్ల నిర్లక్ష్యానికి గురైన నాన్-యాదవ్ ౹ాఃఅలు, చిన్న చిన్న వెనుకబడిన కులాలకు రాజకీయ ప్రాతినిధ్యంతో పాటు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యం కల్పించారు. సంస్థాగత పదవుల నుంచి చట్టసభల టిక్కెట్ల వరకు ఈ వర్గాలకు తగిన స్థానం ఇవ్వడం ద్వారా, కాంగ్రెస్ కేవలం కొన్ని కుటుంబాలు లేదా నాయకులకే పరిమితమైందనే విమర్శను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగారు. సాంప్రదాయకంగా కాంగ్రెస్ శాశ్వత ఓటు బ్యాంకుగా పరిగణించే దళిత , గిరిజన వర్గాల్లోనూ బీజేపీ పట్టు సాధిస్తోంది. సాంస్కృతిక జాతీయవాదం, స్థానిక గిరిజన పోరాట యోధులకు గుర్తింపు ఇవ్వడం , పిఎం ఆవాస్, ఉజ్వల వంటి సంక్షేమ పథకాల లబ్ధిదారుల నమూనా ద్వారా ఈ వర్గాల జీవన ప్రమాణాల్లో మార్పు తెచ్చింది. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల ఫలితాలు, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఫలితాలను నిశితంగా విశ్లేషిస్తే ఒక రకమైన మైనారిటీ క్లస్టర్ పార్టీగా పరిమితమవుతోందనే వాదన బలపడుతోంది. కాంగ్రెస్ తరఫున విజయం సాధిస్తున్న పార్లమెంటు, అసెంబ్లీ ప్రజాప్రతినిధుల్లో అత్యధికులు ముస్లిం లేదా క్రైస్తవ జనాభా గణనీయంగా ఉండే ప్రాంతాల నుంచే వస్తున్నారని స్పష్టమవుతోంది. ఉత్తర భారతదేశంతో పాటు దక్షిణాదిలోని కొన్ని పాకెట్లలో ముస్లిం సాంద్రత ఎక్కువగా ఉన్న స్థానాల్లోనే కాంగ్రెస్ మెరుగైన ఓటు షేర్‌ను, సీట్లను సాధించగలుగుతోంది. దీనికి భిన్నంగా, మెజారిటీ సామాజిక వర్గాలు , ఇతర వెనుకబడిన తరగతులు ఎక్కువగా ఉండే నియోజకవర్గాల్లో కాంగ్రెస్ రోజురోజుకూ తన పట్టును కోల్పోతోంది. అనేక ప్రాంతాల్లో ఆ పార్టీ మూడో స్థానానికి పడిపోవడం లేదా ప్రాంతీయ పార్టీలు, బిజెపిలతో పోలిస్తే ఉనికికే పరిమితమైన పరిస్థితి కనిపిస్తోంది. ఇది కేవలం ఎన్నికల ఓటములతో ఆగిపోకుండా, కాంగ్రెస్ అంటే కేవలం మైనారిటీల ప్రయోజనాలనే పరిరక్షించే పార్టీ అనే రాజకీయ నిందకు బలం చేకూరుస్తోంది. బిజెపి తన సార్వత్రిక ప్రచారాల్లో ఈ అంశాన్ని వ్యూహాత్మకంగా ఉపయోగించుకుంటూ, కాంగ్రెస్‌పై ముస్లింల పార్టీ ముద్ర వేసి మెజారిటీ వర్గాలను తనవైపు సమీకరించుకోవడంలో సఫలమవుతోంది. ఒక వైపు తన సాంప్రదాయక హిందూ ఓటు బ్యాంకును పునర్నిర్మించుకోవడంలో విఫలమవడం, మరోవైపు మైనారిటీ ఏకీకరణపైనే పూర్తి స్థాయిలో ఆధారపడాల్సి రావడం వల్ల పార్టీ జాతీయ ప్రతిష్ఠ దెబ్బతింటోంది.ఒకప్పుడు రాజకీయం అంటే తాము నిర్దేశించిన గీతే అనే ధీమా కాంగ్రెస్‌లో బలంగా ఉండేది. ప్రత్యర్థుల ఉనికి నామమాత్రంగా ఉన్న నాటి వాతావరణంలో వరుస విజయాలు ఆ పార్టీకి నల్లపూసలా మారాయి. కానీ ఆరెస్సెస్ అందించే క్షేత్రస్థాయి శ్రేణుల బలం, బీజేపీ సమకూర్చుకున్న ఆధునిక సాంకేతిక, వ్యూహాత్మక బలగాలు ఏకం కావడంతో భారత రాజకీయ చదరంగం రూపురేఖలే మారిపోయాయి. తమ ఓటు బ్యాంకు ఒక్కొక్కటిగా కరిగిపోతున్నా, మార్పును గుర్తించి సరైన ఆత్మపరిశీలన చేసుకోకుండా కాంగ్రెస్ భావజాలపరంగా వరుస స్వయంకృత అపరాధాలు చేస్తూనే ఉంది. సమాజంలో హిందూత్వ వర్సెస్ సెక్యులరిజం భావజాల చర్చ ముందుకు వచ్చిన ప్రతీసారీ, సాధారణ ప్రజామోదం పొందే రీతిలో సమర్థవంతమైన సమాధానం చెప్పడంలో కాంగ్రెస్ తీవ్రంగా తడబడుతోంది ప్రత్యర్థులు లేని హాయిగా గడిచిన గతం ముగిసిపోయిందనే వాస్తవాన్ని కాంగ్రెస్ నాయకత్వం ఇప్పటికైనా గ్రహించాల్సి ఉంది. కేవలం పాత జ్ఞాపకాలనో, దశాబ్దాల నాటి తీర్మానాలనో పట్టుకుని వేలాడటం వల్ల మారుతున్న నేటి యువ భారత్ ఆకాంక్షలను అందుకోవడం అసాధ్యం. బీజేపీ విసురుతున్న రాజకీయ, భావజాల సవాళ్లను తిప్పికొట్టాలంటే కాంగ్రెస్‌కు డిఫెన్సివ్ వైఖరి కాదు, స్పష్టమైన భావజాల పునర్నిర్మాణం , సమగ్రమైన క్షేత్రస్థాయి ఆత్మపరిశీలన అవసరం. కానీ ఆ దిశగా కాంగ్రెస్ ఇప్పటికీ మేలుకోలేదు.

# కొత్త సీసాలో పక్వతలేని పాకం!

బండి నారాయణస్వామి రాసిన 'దళిత బహుజన వాదానికి కొత్త పిలుపు' అనే వ్యాసం (ఆంధ్రజ్యోతి, 18.07.2026) దళిత బహుజనుల మతపరమైన అస్తిత్వాన్ని, సామాజిక న్యాయాన్ని ఒకేసారి కాపాడగల ప్రత్యామ్నాయంగా 'హిందూ దళిత బహుజనవాదం' అనే భావనను ప్రతిపాదిస్తోంది. అయితే, ఈ వ్యాసంలో అనేక తార్కిక లోపాలు, భావనాత్మక అస్పష్టతలు, చారిత్రక సరళీకరణలు, ఆధార రహిత సాధారణీకరణలు ఉన్నాయి. వ్యాసకర్త ఒకవైపు ఆరెస్సెస్--బీజేపీ భావజాలాన్ని, మరోవైపు నాస్తిక--మార్క్సిస్టు లౌకికవాదాన్ని ఉంచి, ఈ రెండు ధ్రువాల మధ్య హిందూ దళిత బహుజనులు చిక్కుకున్నారని వాదించారు. భారతదేశంలోని సామాజిక--రాజకీయ ఆలోచనా ప్రపంచం కేవలం ఈ రెండు ధ్రువాలకే పరిమితం కాలేదు. అంబేద్కరిజం, జ్యోతిరావు పూలే భావజాలం, పెరియార్ ఉద్యమం, బౌద్ధ దళిత ఉద్యమం, గాంధేయ సామాజిక సంస్కరణ, రాజ్యాంగవాదం, వివిధ సోషలిస్టు సంప్రదాయాలు వంటి అనేక ప్రత్యామ్నాయ భావజాలాలు కూడా ఉన్నాయి. అదేవిధంగా, మొత్తం నాస్తికవాదాన్ని ఆయన చిత్రీకరించిన తీరు కూడా ఆధార రహిత సాధారణీకరణ. నాస్తికులు మతాన్ని అధ్యయనం చేయరన్న వాదనను సమర్థించే ఉదాహరణలు సైతం వ్యాసంలో లేవు. మతాన్ని విశ్లేషించిన ప్రముఖ సామాజిక సిద్ధాంతకర్తలూ లేకపోలేదు. ఉదాహరణకు, డి.డి. కోశాంబి, రొమిలా థాపర్, ఇర్ఫాన్ హబీబ్ వంటి అనేకమంది మతాన్ని లోతుగా అధ్యయనం చేశారు. మతాన్ని విమర్శించడం, మతాన్ని అధ్యయనం చేయకపోవడం రెండూ వేర్వేరు విషయాలు. అలాగే, 'మతం తెలియనివారికి సంస్కృతి తెలియదు' అనే వాదన సైతం తార్కికంగా నిలబడదు. సంస్కృతి అనేది కేవలం మతం కాదు. భాష, సాహిత్యం, కళలు, సంగీతం, జానపద సంప్రదాయాలు, చరిత్ర, వంటకాలు, కుటుంబ నిర్మాణం, సామాజిక సంబంధాలు, స్థానిక ఆచారాలు, జీవన విధానాలు... ఇవన్నీ కలిపే సంస్కృతి అవుతుంది. మతం సంస్కృతిలో ఒక భాగం; సంస్కృతి మొత్తాన్ని మతంతో సమానంగా చూడలేం. ఈ రెండింటిని ఒకే అర్థంలో చూడటం భావనాత్మక పొరపాటు వ్యాసంలో ఆరెస్సెస్ పట్ల ఆయన తీసుకున్న వైఖరిలోనూ స్పష్టత లేదు. ఒకచోట దళిత బహుజనుల సామాజిక న్యాయాన్ని ఆరెస్సెస్ నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు, వెంటనే అదే సంస్థ దేశభక్తికి పునాదులు వేసిందని ప్రశంసిస్తారు, ఆ తర్వాత మళ్లీ.. అది హిందూ దళిత బహుజనులకు ప్రమాదమని చెబుతారు. ఇంతకూ ఏ అంశాన్ని అంగీకరిస్తున్నారు? ఏ అంశాన్ని తిరస్కరిస్తున్నారు? ఈ రెండింటి మధ్య గీత ఎక్కడ? అట్లాగే



ఆరెస్సెస్ మధ్యయుగాల వారసత్వ వృత్తులను సమర్థిస్తోందన్న ఆరోపణ తీవ్రమైనది. ఈ ఆరోపణకు తగిన కారణాలు చూపకపోవడంతో అది నిర్ధారిత అంశంగా కాక కేవలం అభిప్రాయంగానే మిగిలిపోతుంది. 'హిందూ దళిత బహుజనుడు' అనే భావనను ప్రతిపాదించినప్పుడు కూడా బండి నారాయణస్వామి ఒక ముఖ్యమైన చారిత్రక ప్రశ్నను పక్కనపెట్టారు. హిందుత్వానికి భిన్నంగా హిందూ దళిత బహుజన అస్తిత్వం అవసరమని చెబుతున్నప్పటికీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎందుకు బౌద్ధమతాన్ని స్వీకరించారు? ఎందుకు లక్షలాది మంది దళితులు హిందూమతాన్ని విడిచారు? ఆయన ప్రతిపాదిస్తున్న ఈ కొత్త సిద్ధాంతం, అంబేద్కర్ చేపట్టిన హిందూమత విమర్శతో ఏకీభవిస్తుందా? విభేదిస్తుందా? లేక దాన్ని అధిగమించాలనుకుంటుందా? అనే ఏ ప్రశ్నకూ వ్యాసం సమాధానం ఇవ్వదు. ఇదే తరహా సాధారణీకరణ క్రిస్టియన్ మేధావుల విషయంలోనూ కనిపిస్తుంది. అలాగే, ముస్లింల రాజకీయ--సామాజిక ప్రతిస్పందనను కేవలం మతగ్రంథాలకు మాత్రమే ఆపాదించడం అతి సరళీకరణ "హిందూ మతాన్ని ప్రజాస్వామ్యీకరించాలి" అనే ప్రతిపాదన కూడా ఒక నినాదంగా మాత్రమే మిగిలిపోయింది. కానీ దాన్ని ఎలా సాధించాలి? ఆలయాల నిర్వహణలో మార్పులా? పూజారి వ్యవస్థలో సంస్కరణలా? వర్ణ వ్యవస్థ నిర్మూలనా? ఒకవైపు బ్రాహ్మణాధిపత్యాన్ని నిర్మాణాత్మక సమస్యగా పేర్కొంటూనే, మరోవైపు అదే వర్గం మతపరమైన వారసత్వాన్ని సంరక్షించిన పాత్రను ప్రశంసిస్తున్నప్పుడు ఈ రెండు మూల్యాంకనాలను ఏ ప్రమాణం ఆధారంగా సమన్వయిస్తున్నారో కూడా వివరించాలి. వ్యాసంలో "దేశం ముందు మతం" అనే స్థానం స్పష్టంగా కనిపిస్తుంది. అయితే ఇక్కడ కూడా "దేశం" అనే పదాన్ని ఏ అర్థంలో తీసుకున్నారో సరైన నిర్వచనం లేదు. దేశం అంటే రాజ్యమా? జాతియా? నాగరికతా? లేక రాజ్యాంగ ప్రజాస్వామ్యంలోని పౌరసమాజమా? అలాగే "హిందూ దళిత బహుజనవాదం" అనే భావన ఒక మతపరమైన ఉద్యమమా? రాజకీయ సిద్ధాంతమా? సామాజిక ఉద్యమమా? సాంస్కృతిక వేదికా? అంబేద్కరిజానికి విస్తరణా? హిందుత్వానికి ప్రత్యామ్నాయమా? అనే ప్రశ్నలకు వ్యాసం చివరివరకూ స్పష్టమైన సమాధానం ఇవ్వదు. 'హిందూ దళిత బహుజనవాదం' అనే భావనకు స్పష్టమైన నిర్వచనం, తార్కిక సమగ్రత, చారిత్రక ప్రాతిపదిక, ఆచరణాత్మక రూపకల్పన నారాయణస్వామి వ్యాసంలో కనిపించవు. అందువల్ల ఆయన వ్యాసం చర్చకు ఆహ్వానించే ప్రతిపాదనగా నిలిచినా, సిద్ధాంత నిర్మాణంగా మాత్రం నిలబడదు.

# ఆధునిక భారతానికి అతనే సర్కార్ !!

'భారతీయ చరిత్రకారులమైన మేము, ఏ ఇతర అజెండాను అనుసరించకుండా సొంత అజెండా ప్రకారమే రాయాలనుకున్న చరిత్రలనే రాశాము. అయితే ఇది గతించిన విషయం. ఆ మేధా స్వేచ్ఛ ఇప్పుడు లభించడం లేదు. అది వేగంగా కనుమరుగవుతున్నట్లు కనిపిస్తోంది'-- దశాబ్దాల తన మేధా కృషిని సింహావలోకనం చేసుకుంటూ ఆధునిక భారత దేశ చరిత్రకారుడు సుమిత్ సర్కార్ విచారగ్రస్తంగా చేసిన వ్యాఖ్యలవి. ప్రతిభావంతమైన, సూత్రబద్ధమైన భారతీయ మార్క్సిస్ట్ చరిత్రకారులలో అగ్రగణ్యుడిగా సుదీర్ఘమైన, మేధో సంపద్వంతమైన జీవితాన్ని గడిపిన సుమిత్ సర్కార్ ఇతరులు రుద్దిన మూడు చారిత్రక అజెండాలను ఎదుర్కోవలసివచ్చింది. మొదటిది-- గతాన్ని ఆర్థిక నియతి దృక్కోణంలో అధ్యయనం చేసే పిడివాద మార్క్సిజం; రెండోది-- పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజంల అంతస్సంబంధ ధోరణి. మానవ సామాజిక ప్రవర్తన అధ్యయనంలో అత్యంత ప్రభావశీలమైన ఈ మేధో ధోరణి అమెరికాలో స్థిరపడిన లేదా ఆ దేశంలో ఉన్నత విద్యాభ్యాసం చేసిన భారతీయులను మరీ ముఖ్యంగా బెంగాలీ విద్యాధికులను విశేషంగా ఆకర్షించింది. మూడోది-- సంఘ్ పరివార్ మతపరమైన మెజారిటేరియనిజం. పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజం ఆలోచనా స్రవంతుల ప్రభావ పరిధిలోనే ఉండిపోయేందుకు సుమిత్ సర్కార్ నిరాకరించారు. ఈ రెండు అత్యాధునిక చింతనాధోరణులను తిరస్కరించడంలో సబాల్టన్ స్టడీస్ స్కూల్ లోని తన సహచరుల కంటే చాలా కచ్చితమైన, స్పష్టమైన వైఖరిని ఆయన తీసుకున్నారు. వ్యక్తి జీవితంలోను, సమాజ గమనంలోను ఆర్థిక శక్తులు నిర్వహించే పాత్రకు పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజం తక్కువ ప్రాధాన్యమివ్వడాన్ని సుమిత్ సర్కార్ ఆమోదించలేకపోయారు. సంఘ్ పరివార్ హిందుత్వ భావజాలాన్ని ఆయన నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. గతించిన యుగాల చరిత్రపై సంఘ్ తప్పుడు అవగాహనలు, వర్తమానంలో ప్రజాస్వామ్యానికి, బహుళత్వవాదానికి వాటి వల్ల ఎదురవుతున్న విషమ పర్యవసానాల కారణంగానే సంఘ్ పరివార్ ఔదలదాల్చిన మతపరమైన మెజారిటేరియనిజంను సుమిత్ సర్కార్ అమితంగా గర్హించారు. మార్క్సిజంతో సుమిత్ సర్కార్ సంబంధం మరింత సంక్లిష్టమైనది. మార్క్సిస్టు చింతనలోని ఆర్థిక నిర్ణయవాదంతో ఆయన పూర్తిగా ఏకీభవించలేదు. భారతదేశంలో సామాజిక అసమానతలకు కులం, జెండర్ మూల స్తంభాలని, వర్గానికి ఉన్న ప్రాధాన్యమే ఆ రెండిటికీ ఉన్నదని ఆయన గుర్తించారు. సుమిత్ సర్కార్ తన సహచర చరిత్రకారులను దృష్టిలో ఉంచుకుని రాసిన పరిశోధనా పత్రాలలో గానీ, సామాన్య పాఠకులను దృష్టిలో ఉంచుకుని రాసిన వ్యాసాలలో గానీ మార్క్సిస్టు సిద్ధాంత పరిభాష ఉండదు. నాకు తెలిసినంతవరకు ఆయన ఏ కమ్యూనిస్టు పార్టీలోనూ ఎప్పుడూ సభ్యుడిగా లేరు.

సుమిత్ సర్కార్ మొదటి పుస్తకం 'ది స్వదేశీ మూవ్‌మెంట్ ఇన్ బెంగాల్ (1903--1908) 1973లో ప్రచురితమయింది. బెంగాల్ విభజనకు ప్రతిస్పందనగా ప్రజ్వరిల్లిన ఈ స్వదేశీ ఉద్యమం యావద్భారతావనిలో రగిల్చిన అపూర్వ సామాజిక, రాజకీయ చైతన్యాన్ని ప్రతిభావంతంగా వివరించడంతో పాటు ఆ ఉద్యమ వైఫల్యాలను కూడా ఆయన నిశితంగా విశ్లేషించారు. 1997లో ప్రచురితమైన సుమిత్ సర్కార్ మరో పుస్తకం 'రైటింగ్ సోషల్ హిస్టరీ'లో బెంగాలీలకు ఆరాధ్యులు అయిన రామకృష్ణ పరమహంస, ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌పై వ్యాసాలతో పాటు రాజకీయ భావజాలాల్లో కులం నిర్వహిస్తున్న పాత్ర, తాను అభిమానించే, లేదంటే ఆమోదించలేని చరిత్ర రచనా సంప్రదాయాలపై నిశిత విమర్శలతో కూడిన వ్యాసాలున్నాయి. ప్రస్తావిత రెండు పుస్తకాలూ మళ్లీ మళ్లీ చదవవలసిన పుస్తకాలే, సందేహం లేదు. అయితే సుమిత్ సర్కార్ రచనలలో అత్యంత ప్రసిద్ధమైనది 'మోడరన్ ఇండియా: 1885--1947.' మన స్వాతంత్ర్యోద్యమంపై సమగ్రమైన, ప్రామాణికమైన రచన అది. వలసపాలన చివరి దశాబ్దాల్లో ఘటనలు, పరిణామాలు, సామూహిక జాతీయవాదం ఆవిర్భావాన్ని సుమిత్ సర్కార్ అనితరసాధ్యంగా వివరించారు. 'మోడరన్ ఇండియా' రాయడంలో తన రెండు ఉద్దేశ్యాలను ఆ పుస్తకం ముందుమాటలో ఆయన ఇలా పేర్కొన్నారు: 'మొదటిది-- రాజకీయ, సామాజిక, ఆర్థిక చరిత్రలోని ప్రత్యేక సమస్యలపై ఇటీవలి కాలంలో వెలువడిన అనేక పరిశోధనా గ్రంథాలను, ఇంకా వెలికితీసిన అపార సమాచారాన్ని ఒక చోట చేర్చడం; రెండవది-- నాయకుల కార్యకలాపాలు, ఆదర్శాలు లేదా వర్గ పోరాట వ్యూహాలకే జాతీయవాద చరిత్ర రచన ఇస్తున్న ప్రాధాన్యానికి ప్రత్యామ్నాయంగా.. కింది స్థాయి నుంచి (అంటే సామాన్య ప్రజల కోణం నుంచి) చరిత్రను రచించే అవకాశాలను పరిశీలించడం'. ఈ రెండు ఉద్దేశ్యాలు సంపూర్ణంగా నెరవేరాయి. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ఉపఖండంలోని అన్ని ప్రాంతాలకు ఆయన సమప్రాధాన్యమిచ్చారు. మరీ ముఖ్యమైన విషయమేమిటంటే భారత జాతీయ కాంగ్రెస్ నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలకే కాకుండా, పరాయి పాలకులపై ఆదివాసీల, రైతుల తిరుగుబాట్లకు కూడా సమంజసమైన ప్రాధాన్యాన్ని సుమిత్ సర్కార్ ఇచ్చారు. హిందూ--ముస్లింల మధ్య విభేదాలు ఊపిరిపోసుకున్న తీరుతెన్నులు, దేశ విభజన విషాద ఘటనలను ఆయన గొప్ప నైపుణ్యంతో, కచ్చితత్వంతో వివరించారు. ఈ విశిష్టతల కారణంగానే, ప్రచురితమైన 43 సంవత్సరాల అనంతరం కూడా సుమిత్ సర్కార్ విరచితమైన 'మోడరన్ ఇండియా' భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రపై అత్యుత్తమ ఏక సంపుటి పుస్తకంగా వెలుగొందుతోంది. 'మోడరన్ ఇండియా'లో కులంపై సుమిత్ సర్కార్ చూపిన శ్రద్ధ మార్క్సిజంపై ఆయన సంప్రదాయ విరుద్ధ వైఖరులను స్పష్టం చేస్తోంది. అంతకంటే ముఖ్యంగా మహాత్మాగాంధీ చారిత్రక ప్రాధాన్యంపై ఆయన భావాలు, అభిప్రాయాలు వారసత్వంగా సంక్రమించిన మనో వైఖరులను ఆయన ఎంతగా విడనాడారో కూడా స్పష్టం చేస్తాయి. మహాత్మాగాంధీ అహింసాత్మక పోరాటం విప్లవ కార్యాచరణ నుంచి ప్రజలను దూరం చేసే కపట వ్యూహమని మార్క్సిస్టు సిద్ధాంతకర్తలు రజనీ పామీదత్, మానవేంద్రనాథ్ రాయ్ అభిప్రాయపడ్డారు. అలాగే మత సామరస్యానికి మహాత్ముడు ఇచ్చిన ప్రాధాన్యం వర్గ పోరాటాల నుంచి జన బాహుళ్యాన్ని వేరు చేసే యుక్తి మాత్రమేనని కూడా ఆ ఇరువురు తీవ్రంగా విమర్శించారు. అయితే సుమిత్ సర్కార్ ఆ ఇరువురితో విభేదిస్తూ గాంధీ రాజకీయాలలో చాలా లోతైన నైతిక అంశాలు ఉన్నాయని అర్థం చేసుకున్నారు. గాంధీకి సంబంధించి అహింస, సత్యాగ్రహం అనేవి 'ఒక గాఢమైన అనుభూతితో రూపుదిద్దుకున్న విశిష్ట తాత్వికతలు అని, వాటిలో మౌలికత ఉన్నదని, అది గణనీయమైనదేకాక విస్మరించరానిద'ని ఆయన స్పష్టం చేశారు. గాంధీ గురించిన సత్యాన్ని సర్కార్ సరిగానే గుర్తించారు. 'సత్యాన్వేషణే మానవ జీవిత లక్ష్యం' అని మహాత్ముడు అన్నారు. ఆయన ఇంకా ఇలా స్పష్టంగా చెప్పారు: 'అంతిమ సత్యాన్ని ఎవరూ పూర్తిగా తెలుసుకోలేరు. ఎవరికి వారు తమకు తోచిన పాక్షిక సత్యాన్ని ఇతరులపై హింస ద్వారా రుద్దడం పాపకార్యమే'. 1920ల తుదినాళ్ల పరిణామాలను చర్చిస్తూ గాంధీ గురించిన తన భిన్నాభిప్రాయాన్ని సుమిత్ సర్కార్ వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించిన వేళ మతోన్మాదం పెచ్చరిల్లి, భయంకరమైన హత్యాకాండ చోటుచేసుకున్నప్పుడు హిందువులు- ముస్లింల మధ్య సామరస్యాన్ని నెలకొల్పేందుకు నౌఖాళీలో గాంధీ శాంతియాత్ర నిర్వహించారు. ఆ తరువాత ఢిల్లీ, కలకత్తాలో నిరాహార దీక్షలు చేశారు. ఈ పరిణామాలు 'మహాత్ముని అత్యుత్తమ ఘడియలు' అని సుమిత్ సర్కార్ అభివర్ణించారు. మోడరన్ ఇండియా చివరి అధ్యాయంలో ఆయన ఇలా రాశారు: 'మహాత్మాగాంధీ నిజమైన గొప్పతనం, విశిష్ట గుణాలు ఆయన జీవితం తుదినాళ్లలో స్పష్టంగా కనిపించాయి'. ప్రపంచం ముక్తకంఠంతో ఒప్పుకున్న సత్యమిది. కొత్తగా వెలుగులోకి వచ్చిన ప్రాథమిక చారిత్రక సమాచారం ఆధారంగా, అవసరమైతే తన అభిప్రాయాలను మార్చుకోవడానికి సుమిత్ సర్కార్ వెనుకాడేవారు కాదు. ఆయన గొప్ప వచన రచయిత. పదాలను గొప్ప నైపుణ్యంతో ఉపయోగించేవారు. తన భావాలను సూటిగా, స్పష్టంగా చెప్పేవారు. లయబద్ధమైన వాక్యాలను సృష్టించడంలో ఆయనకు ఆయనే సాటి. ఈ కారణంగానే ఆయన పుస్తకాలు విద్వత్ లోకాన్ని దాటి సామాన్య పాఠకులకు ప్రీతిపాత్రమయ్యాయి. సుమిత్ సర్కార్ స్ఫూర్తిదాయక అధ్యాపకుడు కూడా. ఆయన బోధనా విధానం గాంధేయ పద్ధతిలోను, ప్రజాస్వామ్యయుతంగాను ఉండేదని జర్నలిస్ట్ రావిశ్ కుమార్ ప్రశంసించారు. తన విద్యార్థుల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని సుమిత్ అంగీకరించారు. స్త్రీవాద చరిత్రకారిణి అయిన సుమిత్ సతీమణి తనికా సర్కార్ ప్రభావం కూడా ఆయన రచనలలో స్పష్టంగా కనిపిస్తుంది. తాను అభిమానించే చరిత్రకారుడు ఇ.పి.థాంప్సన్. చరిత్ర రచనలో పథ నిర్దేశం చేసిన థాంప్సన్ పుస్తకాల గురించి, ఇంకా అనేక రాజకీయ, సామాజిక అంశాలపైన ఆయనతో జరిపిన చర్చలు తన మనస్సుపై ప్రగాఢ ముద్ర వేశాయని సుమిత్ తరచూ చెప్పేవారు. సామాజిక, మానవీయ శాస్త్రాలలో మౌలిక పరిశోధనలకు ఢిల్లీ విశ్వవిద్యాలయాన్ని సుప్రసిద్ధం చేసిన ప్రవాస బెంగాలీ మేధావులలో సుమిత్ సర్కార్ ఒకరు. కలకత్తాకే వారు పరిమితమైవుంటే బహుశా భారతీయ ఉన్నత విద్యా జగత్తు కీర్తికాంతులు అంత ఉజ్వలంగా ఉండేవికావేమో?! ఈ సత్యం ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన తమిళ్, మహారాష్ట్రియన్, కన్నడిగ, ఉత్కళ, బిహారీ, పంజాబీ విద్వద్వరేణ్యులకు కూడా పూర్తిగా వర్తిస్తుంది. సుమిత్ సర్కార్ మరణంతో ఢిల్లీ విశ్వవిద్యాలయం చరిత్రలో ఒక ఉజ్వల అధ్యాయం ముగిసింది.

## బిజినెస్

### అమెరికాతో రూ.3800 కోట్లకు టిక్‌టాక్ ఒప్పందం..!





ఇంటర్నెట్ డెస్క్: చిన్నారుల భద్రతకు సంబంధించిన కేసును పరిష్కరించుకునేందుకు ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్ అమెరికా ప్రభుత్వంతో రాజీకొచ్చింది. ఇందుకుగాను ఆ దేశ న్యాయ విభాగానికి 400 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.3,800 కోట్లు) చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మొత్తాన్ని రెండు దఫాలలో చెల్లించనున్నట్లు వెల్లడించింది. దీంతో 2024లో దాఖలైన ఈ వ్యాజ్యం ముగిసింది. టిక్‌టాక్ తమతో రాజీ చేసుకోవడం దేశంలోని పిల్లలు, తల్లిదండ్రులకు ఒక పెద్ద విజయమని అమెరికా అసోసియేట్ అటార్నీ జనరల్ స్టాన్లీ పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో పిల్లలకు రక్షణ కల్పించడం.. వారి వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియా యాప్‌లు గోప్యంగా ఉంచేలా పర్యవేక్షించడం తమ బాధ్యత అని తెలిపారు. 13 ఏళ్లలోపు పిల్లల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించే ముందు, పిల్లల కోసం ఉద్దేశించిన యాప్‌లు, వెబ్‌సైట్‌లు తల్లిదండ్రుల అనుమతి తీసుకోవాలని నిర్దేశించే ఫెడరల్ చట్టాన్ని టిక్‌టాక్, దాని చైనా ఆధారిత మాతృ సంస్థ బైట్‌డాన్స్ ఉల్లంఘించాయని ఆరోపిస్తూ.. 2024లో న్యాయ శాఖ వ్యాజ్యం దాఖలు చేసింది. నాటి నుంచి టిక్‌టాక్‌లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. చైనాకు చెందిన బైట్‌డ్యాన్స్ సంస్థ తన వాటాలను తగ్గించుకుంది. దీంతో కొత్త టిక్‌టాక్ యూఎస్ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయడానికి ఒరాకిల్ సిల్వర్ లేక్, ఎమిరేట్స్ పెట్టుబడి సంస్థ ఎంజీఎక్స్ వంటి ప్రధాన పెట్టుబడిదారులతో ఒప్పందం చేసుకుంది. పిల్లల భద్రత, గోప్యతపై సోషల్ మీడియా కంపెనీలు పెద్ద సంఖ్యలో వ్యాజ్యాలను ఎదుర్కొంటున్న తరుణంలో టిక్‌టాక్ అమెరికా ప్రభుత్వంతో రాజీ కుదుర్చుకోవడం గమనార్హం. మరోవైపు 1998 నాటి బాలల ఆన్‌లైన్ గోప్యతా పరిరక్షణ చట్టం (జుర్రూరూ)తో పాటు.. వివిధ రాష్ట్ర చట్టాలను ఉల్లంఘించిందనే ఆరోపణలు రావడంతో ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా (వీమ్ఖు) సైతం కోర్టు విచారణలను ఎదుర్కొంటోంది.

### యాపిల్‌లో లేఆఫ్‌లు.. 'సిరి'పై ఎఫెక్ట్

ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ దాదాపు 200 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించింది. ఈ కోతలు ప్రధానంగా సిరి డిజిటల్ అసిస్టెంట్ విజన్ ప్రో హెడ్‌సెట్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్‌వేర్ విభాగాల్లో జరిగాయి. ఇందులో విజన్ ప్రో హార్డ్‌వేర్ విభాగం నుంచి దాదాపు 100 పోస్టులు, సిరి, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ బృందాల నుంచి మరో 100 పోస్టులను తొలగించినట్లు తెలుస్తోంది. విజన్ ప్రో కోసం గేమింగ్ ఫీచర్లను డెవలప్ చేస్తోన్న విభాగాన్ని కంపెనీ పూర్తిగా మూసివేసింది. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగానే ఈ మార్పులు చేస్తున్నట్లు యాపిల్ స్పష్టం చేసింది. అయితే, సంస్థలో కొత్త ఉద్యోగాలను సృష్టించడంతో పాటు.. ఈ లేఆఫ్స్ వల్ల నష్టపోయిన సిబ్బంది సంస్థలోని ఇతర విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొంది. యాపిల్ ప్రస్తుతం సిరి కోసం సరికొత్త ఏఐ ఆధారిత వెర్షన్‌ను డెవలప్ చేస్తోంది. దీనికి సాంకేతిక నైపుణ్యాలు కలిగిన సిబ్బంది అవసరం కావడంతో, ప్రస్తుత బృందంలో మార్పులు చేపట్టింది. అలాగే యాపిల్ డివైజ్‌లలో ఏఐ ఫీచర్లను పర్యవేక్షించే ఇంటెలిజెంట్ సిస్టమ్స్ ఎక్స్‌పీరియన్స్ విభాగంలోనూ మార్పులు జరుగుతున్నట్లు సంస్థ తెలిపింది. మరోవైపు, విజన్ ప్రో కోసం ఇమ్మెర్సివ్ వీడియోలకు మిలియన్ డాలర్ల ఖర్చవుతోంది. కానీ దీని వినియోగదారుల సంఖ్య పరిమితంగా ఉండటంతో కంపెనీపై ఆర్థిక ఒత్తిడి పెరిగింది. అందుకే ఇకపై సొంతంగా నిర్మించే కంటెంట్‌ను తగ్గించి, ఇతర తయారీ సంస్థలను ప్రోత్సహించాలని యాపిల్ నిర్ణయించింది.

# మొబైల్ తయారీకి రూ.62,500 కోట్ల ప్రోత్సాహకాలు

**రూ.10,000 కోట్ల టర్నోవర్ ఉన్న కంపెనీలకే అర్హత**



**ఢిల్లీ:** దేశంలో మొబైల్ ఫోన్ల తయారీని పెంచడానికి, స్వదేశీ బ్రాండ్‌లను బలోపేతం చేయడానికి రూ.62,500 కోట్ల ప్రోత్సాహకాలతో తలపెట్టిన మొబైల్ ఫోన్ తయారీ పథకం (ఎంపీఎంఎస్) మార్గదర్శకాలను ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. 2026 ఏప్రిల్ 1 నుంచే ఇది అమల్లోకి వచ్చినట్లు పరిగణిస్తామని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

ఎంపీఎంఎస్ పథకాన్ని 2 విభాగాలుగా విభజించారు. మొబైల్ ఫోన్ల తయారీకి ప్రోత్సాహకాలు ఇవ్వడం ఒకటైతే, దేశీయ మొబైల్ బ్రాండ్‌లకు మద్దతు ఇవ్వడం రెండోది. దేశీయంగా తయారీ/అసెంబ్లింగ్‌తో 2025-26లో రూ.10,000 కోట్ల టర్నోవర్ సాధించిన అంతర్జాతీయ మొబైల్ కంపెనీలూ ఈ పథకం కింద అర్హత పొందుతాయి. కనీసం 51% భారతీయ యాజమాన్యం కలిగిన ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యాన్‌ఫ్యాక్చరర్స్ (ఈఎంఎస్), మొబైల్ కంపెనీలకు 2025-26లో రూ.1000 కోట్ల టర్నోవర్ ఉన్నా ఈ పథకంలో పాల్గొనడానికి అవకాశం కల్పించారు. వీరికి ఒక సంవత్సరం పాటు జెస్టేషన్ పీరియడ్ కూడా లభిస్తుంది.

**ఏటా రూ.5000 కోట్ల అదనపు విక్రయాలు ఉండాలి**

ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న బ్రాండ్‌లు 2025-26 విక్రయాలకు అదనంగా ఏటా కనీసం రూ.5,000 కోట్ల అదనపు అమ్మకాలను సాధించాలి. అంటే 2026-27లో రూ.5000 కోట్లు, 2027-28లో రూ.10,000 కోట్లు, 2028-29లో రూ.15000 కోట్లు, 2029-30లో రూ.20,000 కోట్లు, 2030-31లో రూ.25,000 కోట్ల అదనపు విక్రయాలు అవసరం. కొత్త బ్రాండ్ అయితే, మనదేశంలో వార్షికంగా రూ.10,000 కోట్ల మొత్తం విక్రయాలను సాధించిన తర్వాతే ఈ పథక ప్రయోజనాలకు అర్హత ఉంటుంది. 2026-27, 2027-28 సంవత్సరాల్లో అర్హత కలిగిన విక్రయాలకు 2.75% ప్రోత్సాహకాలు ఇస్తారు. 2028-29, 2029-30 సంవత్సరాల్లో 2.50%, 2030-31లో 2.25% ప్రోత్సాహకం అందిస్తారు. డిస్‌ప్లే మాడ్యూళ్లు, బ్యాటరీలు, యూఎస్‌బీ కేబుల్ వంటి కీలక మొబైల్ విడిభాగాలను, మనదేశంలోనే స్థానికంగా సమీకరించే మొబైల్ కంపెనీలకు విక్రయాలపై అదనంగా 1.5% వరకు బోనస్ ఇన్సెంటివ్ లభిస్తుంది. ఈ పథకం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచి అయిదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. దీని నిర్వహణను ప్రత్యేక ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ పర్యవేక్షిస్తుంది.

**10-14 నెలల్లో దేశీయ డిజైన్‌తో మొబైళ్లు**

మనదేశంలోనే పూర్తిగా రూపొందించిన - సొంత మేధోసంపత్తి హక్కులు కలిగిన సరికొత్త దేశీయ మొబైల్ ఫోన్లు, రాబోయే 10-14 నెలల్లో మార్కెట్‌లోకి రానున్నాయని అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. ఎంపీఎంఎస్ కింద దేశీయ బ్రాండ్లను ఎంపిక చేయడంలో ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని, విదేశీ ఫోన్లను కాపీ కొట్టే సంస్థలకు ఈ పథకంలో లబ్ధి చేకూరదని స్పష్టం చేశారు. ఎంపీఎంఎస్ పథకం ద్వారా వచ్చే అయిదేళ్లలో మొబైళ్ల ఉత్పత్తి విలువ దాదాపు రెట్టింపై రూ.39 లక్షల కోట్లకు చేరుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ పథకం ద్వారా 60,000 ప్రత్యక్ష ఉద్యోగాలు లభించనున్నాయి.

## జియో రీచార్జ్ ప్లాన్: 98 రోజులు అదిరిపోయే బెనిఫిట్స్!




మొబైల్ రీఛార్జ్ విషయంలో ఎక్కువ వ్యాలిడిటీతో పాటు రోజువారీ డేటా, అపరిమిత 5జీ, కాలింగ్, ఎస్ఎంఎస్, ఎంటర్‌టైన్‌మెంట్, ఏఐ సేవలు అందించే ప్లాన్లకు ప్రస్తుతం వినియోగదారులు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో రిలయన్స్ జియో అందిస్తున్న రూ.999 ప్రీపెయిడ్ ప్లాన్ పలు ప్రయోజనాలతో ఆకట్టుకుంటోంది. ఒక్కసారి రీఛార్జ్ చేసుకుంటే 98 రోజుల పాటు సేవలు పొందొచ్చు.

**98 రోజుల వ్యాలిడిటీ.. 196 జీబీ డేటా**

రూ.999 ప్లాన్‌లో 98 రోజుల వ్యాలిడిటీతో ప్రతిరోజూ 2 జీబీ హైస్పీడ్ డేటా లభిస్తుంది. అంటే మొత్తం వ్యాలిడిటీ కాలంలో 196 జీబీ డేటాను వినియోగించుకోవచ్చు. దీంతో పాటు ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు అందిస్తారు. తరచూ రీఛార్జ్ చేసుకోవాల్సిన అవసరం లేకుండా దాదాపు మూడు నెలల పాటు ఈ సేవలను పొందవచ్చు. 5జీ స్మార్ట్‌ఫోన్‌తో పాటు జియో 5జీ నెట్‌వర్క్ అందుబాటులో ఉన్న ప్రాంతంలో ఉన్న వినియోగదారులకు ఈ ప్లాన్‌తో అపరిమిత 5జీ డేటా ప్రయోజనం లభిస్తుంది. 5జీ సేవలు అందుబాటులో లేకపోతే రోజువారీ 2 జీబీ హైస్పీడ్ డేటా వినియోగం పూర్తయ్యాక ఇంటర్నెట్ వేగం 64 కేబీపీఎస్‌కు తగ్గుతుంది.

**జియోహాట్‌స్టార్, గూగుల్ ఏఐ ప్రో**

ఈ ప్లాన్‌లో వినోదం కోసం జియోహాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్ కూడా లభిస్తుంది. అంతేకాకుండా గూగుల్ ఏఐ ప్రో ప్రయోజనం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇందులో 5,000 జీబీ గూగుల్ క్లౌడ్ స్టోరేజ్, జెమిని ప్రో యాక్సెస్‌తో పాటు నానో బనానా సహా పలు ఏఐ ఫీచర్లను వినియోగించుకునే అవకాశం ఉంటుంది. జియో క్లౌడ్ ద్వారా అదనంగా 50 జీబీ క్లౌడ్ స్టోరేజ్ ప్రయోజనం కూడా లభిస్తుంది.

**సబ్‌స్క్రిప్షన్ కొనసాగాలంటే ఇదే కీలకం**

అయితే జియోహాట్‌స్టార్, గూగుల్ ఏఐ ప్రో ప్రీమియం ప్రయోజనాలకు కొన్ని షరతులు వర్తిస్తాయి. ఈ ప్రయోజనాలను యాక్టివ్‌గా కొనసాగించేందుకు తదుపరి నెలల్లో కనీసం రూ.349 లేదా అంతకంటే ఎక్కువ విలువైన జియో ప్రీపెయిడ్ రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. మొత్తంగా చూస్తే 98 రోజుల వ్యాలిడిటీ, 196 జీబీ డేటా, అపరిమిత కాలింగ్, 5జీ డేటాతో పాటు ఎంటర్‌టైన్‌మెంట్, ఏఐ సేవలను ఒకే ప్లాన్‌లో కోరుకునే వారికి రూ.999 రీఛార్జ్ ఆసక్తికరమైన ఆప్షన్‌గా నిలుస్తోంది.

# ఆరేసిన స్టార్క్, ఇస్లామ్.. తొలి రోజే కూలిన 18 వికెట్లు



**మాకే:** ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజే 18 వికెట్లు పడ్డాయి. తొలుత బంగ్లాదేశ్ 64 పరుగులకే ఆలౌట్ అవ్వగా, ఇక ఆస్ట్రేలియా కూడా ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 165 రన్స్ చేసింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ప్రస్తుతం 101 పరుగుల ఆధిక్యంతో ఆస్ట్రేలియా ఉన్నది. ఇవాళ ఉదయం టాస్ గెలిచిన ఆస్ట్రేలియా ముందుగా బౌలింగ్ ఎంచుకున్నది. ప్యాట్ కమ్మిన్స్ డిసెషన్‌కు తగినట్లుగా ఓపెనింగ్ బౌలర్ మిచెల్ స్టార్క్ చెలరేగిపోయాడు. తొలి బంతికే షాద్‌మాన్ ఇస్లామ్ వికెట్ తీశాడు. అదే ఊపులో బౌలింగ్ చేసిన స్టార్క్ 10 ఓవర్లలో 12 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు తీసుకున్నాడు.

ఇక ఆస్ట్రేలియా బ్యాటర్లు కూడా మాకే పిచ్‌పై తడబడ్డారు. బంగ్లాదేశ్ బౌలర్ షోరిఫుల్ ఇస్లామ్ నిప్పులు చెరిగాడు. అతను 35 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు తీసుకున్నాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 8 వికెట్లు కోల్పోయి 165 రన్స్ చేసింది. ఆసీస్ బ్యాటర్ కెమరూన్ గ్రీన్ ఒక్కడే హాఫ్ సెంచరీ చేశాడు. 51 రన్స్‌తో అతను ఇంకా క్రీజ్‌లో ఉన్నాడు. డార్విన్‌లో జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా దారుణంగా ఓడిపోయిన విషయం తెలిసిందే. అయితే ఆటగాళ్లను మార్చాలని వత్తిడి వచ్చినా.. కేవలం ఒక్క ప్లేయర్‌ను మాత్రమే మార్చారు. బంగ్లాదేశ్‌తో సిరీస్ ముగిసిన తర్వాత దక్షిణాఫ్రికా, ఇండియా, ఇంగ్లండ్‌లో ఆస్ట్రేలియా టూర్ చేయనున్నది.

## ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్.. గాయత్రి గోపీచంద్-ట్రీసా జోడీకి కాంస్యం



**ఢిల్లీ:** ఇటీవలే అర్జున పురస్కారాలకు ఎంపికైన భారత మహిళల బ్యాడ్మింటన్ జోడీ పుల్లెల గాయత్రి గోపీచంద్-ట్రీసా జాలీ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించింది. శనివారం మహిళల డబుల్స్ సెమీఫైనల్స్‌లో గాయత్రి జోడీ 21-18, 13-21, 8-21తో లియు షెంగ్షు, టాన్ నింగ్ (చైనా) చేతిలో పరాజయం చవిచూసింది. తొలి గేమ్ పోరాడి గెలిచిన భారత ద్వయం తర్వాత రెండు గేమ్‌లను చేజార్చుకుంది. హోరాహోరీగా సాగిన తొలి గేమ్ ఆరంభంలో భారత జోడీ 4-1 ఆధిక్యంలో నిలిచింది. తర్వాత చైనా ద్వయం దూకుడుగా ఆడి 7-7తో స్కోరును సమం చేసింది. తర్వాత పోరు నువ్వానేనా అన్నట్లు సాగింది. ఈ క్రమంలో ట్రీసా, గాయత్రి 16-18తో వెనుకబడినా.. గొప్పగా పుంజుకుని గేమ్‌ను గెల్చుకున్నారు. రెండో గేమ్‌లో చైనా జోడీ దూకుడు ప్రదర్శించి 5-2తో నిలిచినా భారత జోడీ పుంజుకుని 11-10తో ఆధిక్యంలోని నిలిచింది. తర్వాత లియు షెంగ్షు, టాన్ నింగ్ దూకుడు పెంచి గేమ్‌ను సొంతం చేసుకున్నారు. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో హవా అంతా చైనా జోడీదే. భారత ద్వయం కనీస పోటీ ఇవ్వలేకపోయింది. దీంతో ట్రీసా, గాయత్రి కాంస్య పతకంతో సరిపెట్టుకున్నారు.

## స్పోర్ట్స్

### ముంబై ఇండియన్స్‌లో కీలక నియామకం



ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ తమ క్రికెట్ వ్యవస్థలో కీలక మార్పు చేసింది. మాజీ ఫస్ట్‌క్లాస్ క్రికెటర్, ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లను తీర్చిదిద్దడంలో విశేష అనుభవం కలిగిన జుబిన్ భరూచాను డైరెక్టర్ ఆఫ్ పెర్ఫార్మెన్స్‌గా నియమించింది. ముంబై ఇండియన్స్‌కు చెందిన బహుళ విభాగాల నాయకత్వం, సపోర్ట్ స్టాఫ్‌తో కలిసి భరూచా పనిచేయనున్నారు. ఆటగాళ్ల అభివృద్ధి, పెర్ఫార్మెన్స్ ప్రోగ్రామ్‌లు, దీర్ఘకాలిక ప్రణాళికలను మరింత బలోపేతం చేయడం ఆయన ప్రధాన బాధ్యతలుగా ఉండనున్నాయి. ముంబైకి చెందిన మాజీ ఫస్ట్‌క్లాస్ బ్యాటర్ అయిన భరూచా గతంలో రాజస్థాన్ రాయల్స్ క్రికెట్ వ్యవస్థలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా యువ ప్రతిభను గుర్తించడం, వారికి హై-పెర్ఫార్మెన్స్ స్థాయిలో శిక్షణ అందించడంలో ఆయనకు మంచి అనుభవం ఉంది. భారత క్రికెట్‌లో ప్రస్తుతం స్టార్ హోదా అనుభవిస్తున్న సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, వైభవ్ సూర్యవంశీ ఎదుగుదలలో భరూచా కీలకంగా వ్యవహరించారు. ముంబై ఇండియన్స్ తమ క్రికెట్ ఎకోసిస్టమ్‌లో ప్రతిభను గుర్తించి, దాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే విధానంపై దృష్టి పెడుతున్న నేపథ్యంలో భరూచా నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. యువ ఆటగాళ్ల అభివృద్ధితో పాటు ప్రస్తుత జట్టు ప్రదర్శనను మరింత మెరుగుపరచడంలో ఆయన అనుభవం ఉపయోగపడే అవకాశం ఉంది.

# మెగాస్టార్ బర్త్ డే.. ఐకాన్ స్టార్ స్పెషల్ విషెస్



మెగాస్టార్ చిరంజీవికి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విషెస్ తెలిపారు. చిరు పుట్టినరోజు సందర్భంగా బన్నీ ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. మన ఏకైక మెగాస్టార్ చిరుకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. ఆయనకు మనకు ఎంతో సపోర్ట్‌గా నిలిచారని.. మనలో ప్రతి ఒక్కరినీ ఆయన స్ఫూర్తితో ముందుకు నడిపించారని కొనియాడారు. అంతేకాకుండా చిరు ఫోటోను కూడా చేశారు. ఈ సందర్భంగా బన్నీ KKAVCF అంటూ క్యాప్షన్ కూడా రాసుకొచ్చారు. దీని అర్థం ఏంటంటే.. తెలుగులో కట్టె కాలే అంత వరకు చిరంజీవి ఫ్యానే అంటూ మరోసారి తన అభిమానం చాటుకున్నారు. ఇది చూసిన బన్నీ అభిమానులు సైతం మెగాస్టార్‌కు విషెస్ చెబుతున్నారు. కాగా.. చిరు బర్త్ డే సందర్భంగా బాబీతో చేస్తోన్న మూవీకి సంబంధించి బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రానికి కాకా అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సందర్భంగా ఫ్యాన్స్ కోసం అదిరిపోయే గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌తో మెగాస్టార్ అభిమానులు పండుగ చేసుకుంటున్నారు.

## 'డీసీ' సినిమా కోసం లోకేష్ కనగరాజ్ కష్టాలు.. గాయం అయినా తగ్గేదేలే!

దర్శకుడిగా కోలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, వరుస సంచలన విజయాలతో దూసుకుపోతున్న లోకేష్ కనగరాజ్ కేవలం మేకింగ్‌లోనే కాకుండా నటనలోనూ తన ప్రతిభను చాటుకుంటున్నారు. ముఖ్యంగా ఆయన 'ఇజ' చిత్రంలో ఒక విలక్షణమైన మరియు పవర్‌ఫుల్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఎంతగానో అలరించడమే కాకుండా ఘన విజయాన్ని అందుకున్నారు. అయితే తెరపై కనిపించిన ఆ కొన్ని నిమిషాల అద్భుతమైన నటన వెనుక ఆయన పడిన కష్టం, ఎదుర్కొన్న సవాళ్లకు సంబంధించిన విషయాలు ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సినిమాలోని పాత్ర డిమాండ్ మేరకు లోకేష్ కనగరాజ్ తన శరీరాన్ని పూర్తిగా మార్చుకోవాల్సి వచ్చింది. దీనికోసం ఆయన కఠినమైన డైట్ పాటిస్తూ, ముఖ్యంగా లోయర్ బాడీ వర్కవుట్స్ చేస్తూ శారీరకంగా విపరీతంగా శ్రమించారు. ఇందుకు సంబంధించిన ఒక మేకింగ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఆయన పడిన కష్టాన్ని చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్ సమయంలో ఒక యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నప్పుడు ఊహించని ప్రమాదం జరిగింది. తీవ్రమైన స్టంట్స్ చేసే క్రమంలో ఆయనకు 'షోల్డర్ డిస్లోకేషన్' అయ్యింది. ఈ తీవ్రమైన గాయం వల్ల ఆయన చాలా నొప్పితో ఇబ్బంది పడ్డారు. సాధారణంగా అయితే ఎవరైనా షూటింగ్‌కు బ్రేక్ ఇచ్చి విశ్రాంతి తీసుకునేవారు, కానీ లోకేష్ కనగరాజ్ మాత్రం సినిమా పట్ల, తన పాత్ర పట్ల ఉన్న అంకితభావంతో నొప్పిని సైతం లెక్కచేయకుండా షూటింగ్‌ను పూర్తి చేశారు. దర్శకుడిగా బిజీగా ఉంటూనే, మరోవైపు నటుడిగా ఇంతటి శారీరక శ్రమకోర్చి, గాయాలపాలైనా వెనకడుగు వేయకుండా ఆయన చూపించిన డెడికేషన్ చూసి సినీ ప్రముఖులు, తోటి నటీనటులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక నటుడిగా సక్సెస్ కావడానికి ఆయన ఎంత కష్టపడ్డారో ఈ ఘటనే నిదర్శనమని అభిమానులు కొనియాడుతున్నారు.



# అల్లు అర్జున్ 'రాకా'లో ఊహించని ప్రపంచం.. సెట్స్‌కు వెళ్లి షాకైన మంచు లక్ష్మీ!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రాకా' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అట్లీ తన గత చిత్రాలకు భిన్నంగా ఈసారి సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌ను ఎంచుకోవడంతో.. ఈ సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటికే అల్లు అర్జున్ లుక్, అట్లీ మేకింగ్ స్టైల్ గురించి రకరకాల వార్తలు వైరల్ అవుతుండగా.. తాజాగా నటి మంచు లక్ష్మీ చేసిన కామెంట్స్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి. ఇటీవల మంచు లక్ష్మీ 'రాకా' షూటింగ్ జరుగుతున్న సెట్స్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది. అక్కడ జరుగుతున్న చిత్రీకరణను చూసి తాను ఆశ్చర్యపోయానని ఆమె చెప్పుకొచ్చారు. ముఖ్యంగా సినిమా కోసం సృష్టించిన ప్రపంచం, భారీ సెట్స్, విజువల్ ఎలిమెంట్స్ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఇప్పటివరకు తాను చూడని ఒక కొత్త ప్రపంచాన్ని అక్కడ చూశానని మంచు లక్ష్మీ పేర్కొన్నారు. సినిమాలో భాగంగా కనిపించే కొన్ని జీవులు, ప్రాణుల డిజైన్లు కూడా తనను ఆశ్చర్యానికి గురిచేశాయని ఆమె వెల్లడించారు. దీంతో 'రాకా' సాధారణ యాక్షన్ సినిమా కాదనే విషయం మరింత స్పష్టమవుతోందనే చర్చ మొదలైంది. 'రాకా'ను సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మంచు లక్ష్మీ చేసిన వ్యాఖ్యలు సినిమాలోని ప్రపంచం ఎలా ఉండబోతుందనే ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. కొత్త తరహా విజువల్స్, భారీ యాక్షన్ సీక్వెన్సులు, ఊహకు అందని క్రియేచర్స్‌తో దర్శకుడు అట్లీ ఒక ప్రత్యేకమైన ప్రపంచాన్ని సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు కమర్షియల్ ఎంటర్‌టైనర్లతో ప్రేక్షకులను ఆకట్టుకున్న అట్లీ.. ఈసారి సైన్స్ ఫిక్షన్ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. కథతో పాటు విజువల్ ఎక్స్‌పీరియన్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది.ఈ సినిమాలో అల్లు అర్జున్‌ను ఇప్పటివరకు చూడని విధంగా చూపించేందుకు అట్లీ ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. బన్నీ విభిన్న గెటప్స్‌లో కనిపించనున్నాడనే వార్తలు ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తిని పెంచాయి. యాక్షన్, ఎమోషన్, సైన్స్ ఫిక్షన్ అంశాలను కలిపి ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది.అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో 'పుష్ప' సినిమాతో సొంతం చేసుకున్న క్రేజ్‌కు తగ్గట్టుగానే ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్కేల్‌లో రూపొందించేందుకు మేకర్స్ ప్రయత్నిస్తున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అల్లు అర్జున్, అట్లీ కలిసి ఎలాంటి విజువల్ వండర్‌ను సృష్టించబోతున్నారో తెలియాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం మాత్రం మంచు లక్ష్మీ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ 'రాకా'పై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్తున్నాయి.

## మెగా ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్.. విశ్వంభర అప్‌డేట్ ఇదే



చిరంజీవి హీరోగా వస్తోన్న సోషియో ఫ్యాంటసీ యాక్షన్ మూవీ 'విశ్వంభర'. ఈ మూవీకి బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ కావాల్సిన ఈ చిత్రం.. ఇప్పటి వరకు విడుదల కాలేదు. వీఎఫ్ఎక్స్‌పై ఎక్కువ సమయం కేటాయించడంతో విడుదల విషయంలో ఆలస్యమైంది. జూలైలోనైనా థియేటర్లకు వస్తుందనుకుంటే అదీ కూడా జరగలేదు. ఆ తర్వాత ఈ మూవీకి సంబంధించిన ఎలాంటి అప్‌డేట్ రాలేదు. ఇక ఫ్యాన్స్ కూడా విశ్వంభర చిత్రాన్ని మరిచిపోయేలా ఉన్నారు. కానీ తాజాగా మెగా అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు మేకర్స్. ఇవాళ మెగాస్టార్ బర్త్ డే కావడంతో ఎట్టకేలకు గుడ్ న్యూస్ చెప్పారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విశ్వంభర మూవీ ప్రత్యేక పోస్టర్ రిలీజ్ చేశారు. దీంతో పాటు ఒరిజినల్ సౌండ్ ట్రాక్ ఆడియో విడుదల చేశారు. దాదాపు ఓ నిమిషం పాటు ఉన్న ఈ ఆడియో మెగా ఫ్యాన్స్‌కు ఆకట్టుకుంటోంది. కాగా.. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ, ప్రమోద్, విక్రమ్ నిర్మిస్తున్నారు. ఈ మూవీలో మెగాస్టార్ సరసన త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు.

## 'ఇరుముడి'కి అదిరిపోయే ఓపెనింగ్.. తొలిరోజు కలెక్షన్లు ఇవే



రవితేజ కథానాయకుడిగా శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఇరుముడి'. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద జోరు చూపిస్తోంది. విడుదలైన తొలిరోజుకే భారీ వసూళ్లు రాబట్టింది. ఇండియాలో రూ. 14.80 కోట్లు నెట్ కలెక్షన్లు సాధించినట్లు సాక్‌నిల్క్ నివేదిక అంచనా వేసింది. ప్రపంచ వ్యాప్తంగా రూ. 24.20 కోట్లు గ్రాస్ వసూళ్లు సాధించినట్లు పేర్కొంది.

**ఏపీ తెలంగాణ నుంచే రూ. 15 కోట్లు**

తొలిరోజు 'ఇరుముడి' వసూళ్లలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి రూ. 15కోట్లు గ్రాస్ వచ్చినట్లు అంచనా. కర్ణాటక నంచి 1.5 కోట్లు, తమిళనాడు నుంచి రూ. 34 లక్షలు, మిగతా ప్రాంతాల నుంచి 36 లక్షలు వసూళయ్యాయి. దీంతో ఇండియాలో మొత్తం గ్రాస్ రూ. 17.20 కోట్లకు చేరింది. ఓవర్సీస్‌లో రూ. 7 కోట్ల గ్రాస్ రావడంతో ప్రపంచ వ్యాప్తంగా కలెక్షన్లు రూ. 24.20 కోట్లకు చేరాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967